teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 97 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 1 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో నాలుగైదు రోజులపాటు భారీ వర్షాలు

### పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు

### హెచ్చరించిన వాతావరణశాఖ



హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగైదు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రాగల మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు

మిగతా 2 లో


# రాష్ట్రంలో సమాచార కమిషనర్ల నియామకమెప్పుడు..?

### ప్రజాపాలనలో ప్రశ్నగానే జవాబుదారితనం..!

### పౌరుల హక్కు పరిరక్షణలో ప్రభుత్వాల పాత్ర ప్రశ్నార్థకం

### చర్యలు తీసుకోకపోతే.. నిర్లక్ష్యాన్ని ప్రోత్సహించినట్టే

తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు వినియోగానికి ఖాళీ కమిషన్ అడ్డుపడుతున్నది. కమిషనర్లు లేక పౌరులకు సమాచారం పొందుటలో ఇబ్బందులు తప్పడం లేదు. చట్టభద్ధంగా 30రోజులు అందని సమాచారం చట్టభద్దతను కోల్పోతున్నది. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్యులు సమాచారం కోసం దరఖాస్తు చేసినా వారికి అధికారిక సమాచారం అందని ద్రాక్షగానే మిగిలింది. ఆర్టీఐ దరఖాస్తు చేసిన 30రోజుల్లోగా సమాచారం ఇవ్వాలి. స్వేచ్ఛకు సంబంధించిన దరఖాస్తు అయితే 48 గంటల్లోనే అందించాలి అని చట్టం చెబుతున్నా.. దీన్ని అమలు పర్చేవారు ఆరా కోరాగానే ఉన్నారు. అధికారులను అడిగితే సమాచారం ఇవ్వరు, అంతా రహస్యమే..? కమిషన్ కు సమాచారంపై అప్పీలు చేసినా, ఫిర్యాదు చేసినా వాటిని విచారించే కమిషనే లేదు. గత సంవత్సరం 2023 ఫిబ్రవరిలో పూర్తి స్థాయి కమిషనర్లు పదవీ విరమణ కాగా కమిషన్ మొత్తం కూడా ఖాళీ అయింది. అప్పీళ్ల, పిర్యాదుల విచారణలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు కమిషన్ పరిస్థితి ఉన్నది. సుమారు 16నెలల పాటు తెలంగాణ రాష్ట్ర కమిషన్ లో సమాచార హక్కు చట్టం అమలు పర్యవేక్షణ, పరిశీలన, అప్పిళ్ల, పిర్యాదుల పరిష్కారాలు కమిషనర్లు లేక వేలకొద్ది పెండింగ్ లోనే ఉండిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో సమాచార హక్కు చట్టం సంబంధిత కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడంతో సుమారు 12,128 అప్పీళ్లు, ఫిర్యాదులు పెండింగులో ఉన్నాయని సమాచారం. కాగా మరో అర్థ సంవత్సరం గడిచినా నియామకాలు లేక ఇంకెన్ని అప్పిళ్లు, పిర్యాదులు పెండింగ్ ఖాతాలో చేరాయనేది ప్రశ్న.. వీటి పరిష్కారమెప్పుడు.. మరి కొత్తగా వచ్చే వాటి పరిష్కారమెప్పుడు అనేది అంతుచిక్కడం లేదు. ఈ మధ్యకాలంలో కొత్త ప్రభుత్వం నియామకాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ప్రక్రియ కూడా ముగిసి నెల రోజులు గడుస్తున్నది. కానీ నియామకాల ముహూర్తంపై ఊసే లేదు. రాష్ట్ర సమాచార కమిషన్లోనే ఒక్క కమిషనర్ కూడా లేక 16నెలలు గడుస్తున్నా గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే సమాచార హక్కు చట్టంపై తెలంగాణ పాలకులకు చిత్తశుద్ధి లేదని విదితమవుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజలకోసమే పనిచేస్తున్నాయా లేక.. స్వలాభం కోసం జాప్యం చేస్తున్నాయా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. సమాచార కమిషనర్లు లేక చట్టం చట్టభద్దతను కోల్పోతున్నదని పౌరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కమిషనర్లను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.






ములుగు, జులై 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సమాచార కమిషనర్ల నియామకానికి సంబంధించి ముహూర్తం ఎప్పుడు అనేది ప్రజలకు, హక్కు పరిరక్షణలో భాగంగా పౌర సమాజానికి ముఖ్యమైన అంశంగా మారింది. సమాచార హక్కు చట్టం (RTI) కింద సమాచార కమిషనర్లు కీలక పాత్ర పోషిస్తారు. వీరి నియామకం ద్వారా ప్రజలకు సమాచార హక్కు సులభంగా అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వం ఈ నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రజలకు మరింత పారదర్శకతను అందించవచ్చు.

**ప్రజాపాలనలో ప్రశ్నగానే జవాబుదారితనం**

ప్రజాపాలనలో ప్రశ్నగానే జవాబుదారితనం అనేది ఒక ముఖ్యమైన అంశం. ప్రజలు ప్రభుత్వానికి ప్రశ్నలు అడగడం ద్వారా ప్రభుత్వ పనితీరును

మిగతా 2 లో



## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా

### మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామంటున్నారు

### ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్

గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్, కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్, భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్, పాలమూరు జలధారల్లో కేసీఆర్, సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్, గురుకుల బడిలో కేసీఆర్, యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్, విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్, మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్, కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్, మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్, టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్, వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్, ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్, అమర దీపం ఆశయల్లో కేసీఆర్ అని కేటీఆర్ పేర్కొన్నారు.



## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణ స్వీకారం

### రాజ్‌భవన్ వేదికగా రాష్ట్రానికి 4వ గవర్నర్‌గా బాధ్యతలు

హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణం చేశారు జిష్ణుదేవ్ వర్మ. రాజ్‌భవన్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగోవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ రాష్ట్రానికి నాలుగవ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. రాజ్‌భవన్ వేదికగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే జిష్ణుదేవ్ వర్మతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, బీజేపీ నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. అంతకుముందు హైదరాబాద్ చేరుకున్న గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో

## శాసనసభ సభ్యత్వాల రద్దు చేసే అవకాశం లేకపోలేదు

### పనిచేస్తా అని చెప్పి టికెట్ రాగానే సబిత పార్టీ మారారు: రేవంత్‌రెడ్డి

### మోసం అనే పదానికి సబితా ప్రత్యామ్నాయం: బట్టి

సమయం, సందర్భం భట్టి కొందరు సభ్యుల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గతంలో కోమటిరెడ్డి, సంపత్ ల సభ్యత్వాలు రద్దు చేయలేదా అని ప్రశ్నించారు. గతంలో కొన్ని సాంప్రదాయాలు నెలకొల్పారని, తనను ఏ రోజు అసెంబ్లీలో కూర్చోనివ్వలేదని ప్రస్తావించారు.



హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): తన వద్దకు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి కలిసి వెళ్లినట్లు సీఎం పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభ గురువారానికి వాయిదా పడిన తర్వాత రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌తో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా బడ్జెట్‌పై ఇంత చర్చ జరగలేదన్నారు సీఎం రేవంత్. ప్రజాస్వామ్య

మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ

### కవిత జ్యుడిషియల్ రిమాండ్ మరోసారి పొడిగింపు

న్యూ ఢిల్లీ, జులై 31 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బుధవారం మరోసారి నిరాశ ఎదురైంది. ఈ స్కామ్‌కు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ, అరెస్ట్ చేసిన కేసులో కవిత జ్యుడిషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు

మిగతా 2 లో

## చెల్లింపు వ్యవస్థ క్రమబద్ధీకరనకు ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు

### డిజిటల్ చెల్లింపు భద్రతా నియంత్రణల కోసం నిర్ణయం

న్యూ ఢిల్లీ, జులై 31 (తీన్మార్ న్యూస్): చెల్లింపు వ్యవస్థను క్రమబద్ధీకరించే లక్ష్యంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అనుమానాస్పద లావాదేవీ కార్యకలాపాలను గుర్తించి అప్రమత్తం చేసేందుకు నాన్-బ్యాంకు పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు రియల్ టైమ్ ఫ్రాడ్ మానిటరింగ్ చర్యలు చేపట్టాల్సి ఉంటుందని రిజర్వ్ బ్యాంక్

మిగతా 2 లో







## ములుగు పట్టణ సుందరీకరణకు ప్రణాళిక

### మంత్రి సీతక్క సూచనతో కదిలిన యంత్రాంగం

### హెచ్ఎండీఏ అధికారుల పర్యవేక్షణలో యాక్షన్ ప్లాన్

### గట్టమ్మ నుంచి జంగాలపల్లి దాకా ప్రధాన రోడ్ల అభివృద్ధి

ములుగు అభివృద్ధి దిశగా పయనిస్తోంది. అంచెలంచెలుగా పురోగమనం చెందుతోంది. గ్రామ స్థాయి నుంచి పట్టణంగా పురోగతి సాధిస్తోంది. ఐదేళ్ల క్రితం జిల్లా కేంద్రంగా ఏర్పడిన ములుగు తాజాగా మునిసిపాలిటీగా గుర్తింపు పొందింది. రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో దీని సుందరీకరణకు యంత్రాంగం ముందడుగు వేసింది.

ములుగు, జులై 31 (తీన్మార్ న్యూస్): ఇందులో భాగంగా హెచ్ఎండీఏ అధికారుల పర్యవేక్షణలో యాక్షన్‌ప్లాన్ సద్ధమవుతోంది. మెట్రో సిటీలకు తగ్గకుండా పచ్చదనం, లైటింగ్‌తో అందంగా తీర్చిదిద్దేందుకు కసరత్తు చేస్తున్నారు. గట్టమ్మ, జంగాలపల్లి వద్ద తోరణాలు ములుగు పట్టణ

మిగతా 2 లో



## రైతు రుణమాఫీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

ఏవిడతలోను రైతుకు న్యాయం జరుగడంలేదంటూ ఆరోపణలు

రైతులు సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరాలు రాయాలంటూ పిలుపు

తెలంగాణ బ్యూరో, జులై 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తోన్న రైతు రుణమాఫీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో

మిగతా 2 లో




## టోల్ ప్లాజాల వద్ద రద్దీ తగ్గించేందుకు కొత్త నిబంధనలు

### ఆగస్ట్ 1 నుండి అమల్లోకి రానున్న కొత్త రూల్స్

న్యూ ఢిల్లీ, జులై 31 (తీన్మార్ న్యూస్): టోల్ చెల్లింపు ప్రక్రియను మెరుగుపరిచేందుకు, టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు కొత్త నిబంధనలు నేటి (ఆగస్ట్ 1) నుండి అమల్లోకి రానున్నాయి. ఈ రూల్స్ ప్రకారం

మిగతా 2 లో

## పార్టీ మారారనే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు

కర్మకాలి అసెంబ్లీకి వచ్చామంటూ కంటతడి పెట్టుకున్న సబిత



హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొంగలా పారిపోయారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి

మిగతా 2 లో

# డిజిటల్ ఇండియాలో భాగంగా రైల్వే శాఖ గుడ్ న్యూస్

## సాధారణ టిక్కెట్ల చెల్లింపుకు అందుబాటులోకి క్యూఆర్ కోడ్




తెలంగాణ బ్యూరో, జులై 31 (తీన్మార్ న్యూస్): ట్రైన్ టిక్కెట్ల కోసం ప్రయాణీకులు పడే పడిగాపులు ఇన్నీఅన్నీ కావు. సమయం కంటే ముందుగానే వెళ్లి టికెట్ కౌంటర్‌లో నిలబడాలి. అక్కడి ఉద్యోగులు డబ్బులను కౌంట్ చేసి చిల్లర చూసుకొని ఇచ్చి టికెట్లు తీసుకొని, ప్లాట్ ఫారం చూసుకొని ఇగ అప్పటికే రైలు వచ్చేసిందంటే పరుగులు తీస్తారు. ఇప్పుడు ఇలాంటి ఇబ్బందులేవీ లేకుండా, డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. సాధారణ టిక్కెట్ల చెల్లింపు కోసం క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించవచ్చునని తెలిపింది. దీంతో పాటు టికెట్ కౌంటర్‌లో ఉద్యోగి నగదు లెక్కించేందుకు పట్టే సమయం కూడా ఆదా అవుతుంది. డిజిటల్ చెల్లింపుల ద్వారా ప్రజలు తక్కువ సమయంలో టిక్కెట్లను పొందుతారు. ఇప్పటికే దేశంలోని అనేక రైల్వే స్టేషన్లలో ఈ సేవ ప్రారంభమైంది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, కాజీపేట, బేగంపేట, వరంగల్, మంచిర్యాల, లింగంపల్లి, హైటెక్ సిటీ, జేమ్స్ స్ట్రీట్, మహబూబాబాద్, బెల్లంపల్లి, ఫతేనగర్ బ్రిడ్జి, సిర్పూర్ ఖగజ్‌నగర్, వికారాబాద్‌లోని 14 స్టేషన్లలోని 31 కౌంటర్లలో ఈ నగదు రహిత లావాదేవీ అమలు చేయబడుతుంది.

# రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల శాఖలో పలువురు అధికారుల బదిలీలు

*8జిల్లాలకు చెందిన రిజిస్ట్రార్లను స్థానచలనం కల్పిస్తూ నిర్ణయం*

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**




హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పలువురు అధికారులను ప్రభుత్వం బుధవారం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఎనిమిది జిల్లాలకు చెందిన రిజిస్ట్రార్లను స్థానచలనం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్ అశోక్‌కుమార్ ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. వరంగల్ రిజిస్ట్రార్ హెచ్ రవి హైదరాబాద్ ఆడిట్‌కు, ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ ఫణిందర్ వరంగల్ ఆడిట్‌కు బదిలీ అయ్యారు. పటాన్‌చెరు రిజిస్ట్రార్ ఎం రవీందర్‌రావు హైదరాబాద్ సౌత్‌కు, హైదరాబాద్ రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి పటాన్‌చెరు రిజిస్ట్రార్‌గా బదిలీపై వెళ్లారు. రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ స్థితప్రజ్ఞ మేడ్చల్ మల్కాజ్‌గిరికి, మేడ్చల్ మల్కాజ్‌గిరి రిజిస్ట్రార్ ఎం సంతోష్ రంగారెడ్డికి, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ ఖమ్మం రిజిస్ట్రార్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ

మొదటి పేజీ తరువాయి

మరోసారి పొడిగించింది. ఆగస్ట్ 13 వరకు జ్యూడిషి యల్ రిమాండ్ పొడిగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవితను ఈ ఏడాది మార్చి 16న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో ఇవాల్టితో కవిత జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను న్యాయస్థానంలో హాజరు పర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉన్నదని ఈ సమయంలో కవిత కస్టడీని పొడగించాలని ఈడీ తరుపు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవితకు మరో 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

# పార్టీ మారారనే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు

మొదటి పేజీ తరువాయి

విక్రమార్క మాటలు బాధాకరమని చెప్పారు. తమ కర్మకాలి అసెంబ్లీకి వచ్చామంటూ సబిత కంటతడి పెట్టుకున్నారు. పార్టీ మారారని అనే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. తాము పార్టీ మారలేదని, పార్టీ నుంచి బయటకు మెడ పట్టి గెంటేశారని అన్నారు. తమ కుటుంబానికి ఓ చరిత్ర ఉందని చెప్పారు. 2014లో టికెట్ ఇవ్వకపోయినా తాను పార్టీ కోసం పనిచేశానని తెలిపారు. రాజకీయాల్లో తనను రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చారని, మహిళలను మహానేత రాజశేఖర్ రెడ్డి ప్రోత్సహించారని చెప్పారు. ఇప్పుడు మహిళలను కనీసం మాట్లాడనివ్వడం లేదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సీటు రేవంత్ రెడ్డి సొంతం కాదని, నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన పదవి అని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా నిబద్ధతతో పనిచేశామని సునీతారెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా జెండా మోసి కార్యకర్తలను కాపాడుకున్నామని తెలిపారు.

# చెల్లింపు వ్యవస్థ క్రమబద్ధీకరనకు ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలు

మొదటి పేజీ తరువాయి

తెలిపింది. డిజిటల్ చెల్లింపు భద్రతా నియంత్రణలపై జారీ చేయబడిన ప్రాథమిక మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది. పేమెంట్ల కోసం ఉపయోగించే మొబైల్ అప్లికేషన్స్‌కు డివైస్ బైండింగ్ లేదా ఫింగర్ ప్రింటింగ్ ఆఫ్ మొబైల్ ఫోన్స్‌ను తప్పనిసరి చేసింది రిజర్వ్ బ్యాంకు. సైబర్ రెసిలియెన్స్ అండ్ డిజిటల్ పేమెంట్ సెక్యూరిటీ కంట్రోల్స్ ఫర్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లకు సంబంధించి కొత్తగా తీసుకువచ్చిన మాస్టర్ సర్క్యులర్‌లో ఈ ఆదేశాలు జారీ చేసింది ఆర్బీఐ. అయితే పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు తప్పకుండా ఏడాదిలో 365 రోజుల పాటు రోజంతా సమస్యలు పరిష్కారం కోసం ఒక సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. అన్‌అథరైజ్డ్ లేదంటే మోసపూరిత ట్రాన్సాక్షన్లు జరిగితే వెంటనే స్పందించేలా ఈ వ్యవస్థ ఉండాలి. కస్టమర్లు ఫిర్యాదు చేసిన వెంటనే సమస్య పరిష్కారం మొదలు అవ్వాలని ఆర్బీఐ పేర్కొంటోంది. అంటే పేమెంట్ సిస్టమ్ ఆపరేట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఈ ఫిర్యాదులను తెలియజేయాల్సి ఉంటుంది. ఈ సిస్టమ్ వల్ల మోసపూరితమైన లావాదేవీలు జరపడానికి వీలుండని విధంగా ఉంటుంది. వెనువెంటనే స్పందించడం వల్ల మోసాలను అరికట్టవచ్చని ఆర్బీఐ చెబుతోంది. కాగా మరో వైపు ఆర్బీఐ మూడు పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లకు ఝలక్ ఇచ్చింది. వీసా వరల్డ్ వైడ్, ఓలా ఫైనాన్షియల్ సర్వీసెస్, మణప్పురం ఫైనాన్స్ కంపెనీలకు షాకిచ్చింది. నిబంధనల ఉల్లంఘించినందుకు జరిమానా విధించింది.

# రాష్ట్రంలో సమాచార కమిషనర్ల నియామకమెప్పుడు..?

మొదటి పేజీ తరువాయి

మెరుగుపరచవచ్చు. ప్రశ్నించడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలు పారదర్శకంగా ఉంటాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం.

**పౌరుల హక్కు పరిరక్షణలో ప్రభుత్వాల పాత్ర ప్రశ్నార్థకమే**

పౌరుల హక్కులను పరిరక్షించుటలో ప్రభుత్వాల పాత్ర ప్రశ్నార్థకంగా మారింది. ఉదాహరణకు గత ప్రభుత్వంలో ఫిబ్రవరి 2023 లో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ పూర్తి స్థాయిలో కమిషనర్లు లేక ఖాళీ అయింది.. ఆనాటి నుండి నేటి వరకు కూడా సుమారు 16 నెలలు కమిషనర్ల నియామకం చేపట్టలేదు. గత ప్రభుత్వంలో హైకోర్టు ప్రశ్నిస్తూ కలగజేసుకోవడంతో ఎట్టకేలకు నియామకానికి సంబందించిన నోటిఫికేషన్ జారీ చేసింది ఐనప్పటికి నియామకాలు జరగలేదు. అనంతరం నూతన ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పాటు చేసి నేటికీ ఎడు నెలలు గడుస్తున్నది. ఈ ప్రభుత్వంలో కూడా మరో సారి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. జారీ చేసి నెల గడుస్తున్నా నియామకాల ఊసే లేదు. పౌర హక్కులు అనేవి ప్రతి పౌరుడికి కలిగిన మౌలిక హక్కులు. ప్రభుత్వాలు ఈ హక్కులను పరిరక్షించడానికి కట్టుబడి ఉండాలి. కానీ, కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు ఈ హక్కులను పరిరక్షించడంలో విఫలమవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరంగా మారవచ్చు. అలా మారకముందే తగిన చర్యలతో కమిషనర్ల నియామకాలు జరిపి తీరాలి.

**చర్యలు తీసుకోకపోతే.. నిర్లక్ష్యాన్ని ప్రోత్సహించినట్టే**

ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే నిర్లక్ష్యాన్ని ప్రోత్సహించినట్టే అవుతుంది. ప్రజల హక్కును పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతారు. ఇది ప్రజాస్వామ్య






వ్యవస్థకు హానికరంగా మారవచ్చు. అందువల్ల, ప్రభుత్వం ప్రజల హక్కును వినియోగించుకునుటలో సత్వరమే చర్యలు తీసుకొని పౌరుల హక్కు ఐన సమాచార హక్కు పరిరక్షణకై.. పిర్యాదుల, అప్పీల్ల పరిష్కారానికై సమాచార కమిష్నర్లను నియమించాలి.

# రైతు రుణమాఫీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ సంపూర్ణంగా జరుగడం లేదని అన్నారు. ఏ విడతలో కూడా రైతులకు న్యాయం జరుగడం లేదని తెలిపారు. ఒకవైపు రుణమాఫీ కానీ రైతులు బాధలో ఉంటే మంత్రులు మాత్రం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రచారం మాత్రం అద్భుతంగా చేసుకుంటున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ కాని వారు, రైతు భరోసా అందని రైతులు సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు రాయాలని పిలుపునిచ్చారు. అంతేకాదు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. కాగా, తొలి విడతలో భాగంగా రూ.లక్ష రుణమాఫీ చేసిన ప్రభుత్వం, రెండో విడతలో రూ.1.50 లక్షల వరకు మాఫీ చేసింది. ఇక ఆగష్టు 15వ తేదీలోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. తొలి విడతలో రూ.6098 కోట్లు, రెండో విడతలో రూ.6190 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రెండు విడతల్లో కలిపి 17 లక్షల 75 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12 వేల 224 కోట్లు జమ చేసింది ప్రభుత్వం.



# శాసనసభ సభ్యత్వాల రద్దు చేసే అవకాశం లేకపోలేదు

మొదటి పేజీ తరువాయి

బద్ధంగా సభ నడుస్తుందని అన్నారు. ఒక్క రోజు 17 గంటల పాటు సభ నడిచిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌కు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ పెట్టామని. నేడు మొత్తం బడ్జెట్‌కు ఆమోదం తెలిపామని చెప్పారు.

**మోసం అనే పదానికి సబితా ప్రత్యామ్నాయం.**

మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబితక్క అని భట్టి చెప్పారు. అంతకుమించి సమాధానం ఏముంటుంది. సునితా లక్ష్మారెడ్డి కోసం ప్రచారం చేస్తే నాపై రెండు కేసులు పెట్టారు. తరువాత ఆమె బీఆర్ఎస్‌లోకి వెళ్లి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ అయ్యారు. నేను కేసుల చుట్టూ తిరుగుతున్నాను. నేను ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. సబితా ఇంద్రారెడ్డి పేరు ఎక్కడా తీయలేదు. ఆమెను సొంత అక్కలా భావించా, వాళ్లు ఎందుకు బాధపడ్డారు. రియాక్ట్ అయ్యారు.

**అక్క అనే అన్నాను.. వేరే భాషలో మాట్లాడలేదు.**

నన్ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన అక్క నాకు తోడుండాలి కదా. కానీ ఆమె బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. మల్కాజిగిరి ఎంపీ టికెట్ తీసుకో నేను పనిచేస్తా అని చెప్పి టికెట్ రాగానే సబిత పార్టీ మారారు. సభలో హరీష్ రావు 2 గంటల 11 నిమిషాలు మాట్లాడారు. జగదీశ్‌రెడ్డి గంటా 10 నిమిషాలు మాట్లాడారు. కేటీఆర్ 2 గంటల 36 నిమిషాలు మాట్లాడారు. ఇంతకంటే ఎక్కువ సేపు మాకు ఎప్పుడైనా మైక్ ఇచ్చారా? మాకంటే వాళ్లే ఎక్కువ సేపు మాట్లాడారు. రాజకీయంగా వ్యక్తిగత విషయాలు మాట్లాడొద్దు. సబితకు మాట్లాడే అవకాశం ఇచ్చాం. ఆమె వ్యక్తిగత ప్రస్తావన తెస్తే ఆ తరువాత నేను మాట్లాడాను. సబితక్క ఆవేదనకు కేటీఆర్, హరీశ్ ఎందుకు అండగా లేరు? కేటీఆర్, హరీష్‌లు తాము సభలో సరిపోతామని చెబతున్నారు. అలాంటిప్పుడు కేసీఆర్‌ను ఫ్లోర్ లీడర్‌గా తీసేయండి. సభలో గందరగోళం చేసేందుకే కేటీఆర్ సభకు వస్తున్నారు. అని సీఎం రేవంత్ మండిపడ్డారు.

# ములుగు పట్టణ సుందరీకరణకు ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

కీర్తి కిరీటంగా భావించే గట్టమ్మ తల్లి దేవాలయం నుంచి జంగాలపల్లి క్రాస్‌రోడ్డు వరకు 163 జాతీయ రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఏడు కిలోమీటర్ల పొడవునా డివైడర్ మధ్యలో చెట్లు, పూల మొక్కలను పెంచనున్నారు. గట్టమ్మ ఆలయం వద్ద స్వాగత తోరణం, జంగాలపల్లి క్రాస్‌రోడ్డులోని కూడలిలో రామప్ప దేవాలయాన్ని ప్రతిబింబిస్తూ పూల మొక్కలతో అలంకరణ చేయనున్నారు. గట్టమ్మ పరిసరాల్లో గతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మినీ పార్కును ఏర్పాటు చేయగా మహాజాతర సమయం లో చేపట్టిన అభివృద్ధి పనులతో దానిని తొలగించారు. ఇప్పుడు మళ్లీ స్మృతివనం ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించారు.




**కూడళ్లలో పచ్చదనం**

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, మసీదు, ఆర్టీసీ బస్టాండు, పీఆర్ కార్యాలయ కూడళ్లను అభివృద్ధి జాబితాలో చేర్చారు. పచ్చిక గడ్డి, పూలమొక్కలు, మహనీయుల విగ్రహాలు, ఐ లవ్ ములుగు అని రాసి ఉన్న థీమ్‌లతో అలంకరించనున్నారు. ఇప్పటికే పీఆర్ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు రోడ్డు పక్కన ఎండిన భారీ వృక్షాలను తొలగించే ప్రక్రియ పూర్తయ్యింది.

**హెచ్‌ఎండీఏ అధికారుల ఫీల్డ్ విజిట్**

ములుగు సుందరీకరణ బాధ్యతను రాష్ట్ర పంచా యతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)కి అప్పగించారు. హెచ్‌ఎండీఏ కమి షనర్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్ గతంలో ములుగు సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. ఈపరిణామం జిల్లా కేం ద్రం అభివృద్ధికి అనుకూలాంశంగా మారింది. ఆలేరు నుంచి ఘట్కేసర్ వరకు ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్యూటిఫికేషన్‌ను పర్యవేక్షిస్తున్న అధికారులు ఇటీవల ములుగుకు వచ్చారు. సుందరీకరణకు ఎంపిక చేసిన ప్రదేశాలను పరిశీలించారు.

**సెంట్రల్ లైటింగ్.. డివైడర్లు**

ములుగులోని ప్రధాన రోడ్లను అభివృద్ధి జాబితా లో చేర్చారు. డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నుంచి జీవంతరా వుపల్లి క్రాస్‌రోడ్డు వరకు దారిని విస్తరించి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రపంచ వారసత్వ సంపదగా రామప్ప యునెస్కో గుర్తింపు పొందిన తర్వాత రానున్న రోజుల్లో ములుగు, బండారుపల్లి నర్సాపూర్ మీదుగా రామప్పకు వెళ్లేందుకు ఈ రూట్‌ను ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. ఈనేపథ్యంలో ఈ దారిని సుందీకరిస్తే వచ్చిపోయే పర్యాటకులను ఆకట్టుకునే వీలుంది. ఇదే క్రమంలో పత్తిపల్లి రోడ్డు, శివాలయం వీధి, మసీదు నుంచి గొల్లవాడ వరకు రోడ్లను అభివృద్ధి చేస్తారు. రోడ్డు, డ్రెయినేజీ విస్తరణకు ఉన్న అడ్డంకులను అధి గమించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ములుగు శివారులోని తోపుకుంటను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలనే ప్రయత్నం అమలు కాలేదు. కట్ట విస్తరణ, బతుకమ్మ ఘాట్‌ల నిర్మాణంతోనే సరిపుచ్చారు. ములుగు సుందరీకరణ ప్రాజెక్టులో తోపుకుంటను కూడా చేర్చి పార్కు, థీమ్‌లతో అభివృద్ధి చేయడంతో పాటు కుంటలో బోటింగ్ సౌకర్యం కల్పిస్తే పట్టణ ప్రజలకు, పర్యాటకులకు ఎంతో ఆహ్లాదకరంగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# టోల్ ప్లాజాల వద్ద రద్దీ తగ్గించేందుకు కొత్త నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

ఫాస్టాగ్‌కి కచ్చితంగా కేవైసీ (నో యువర్ కస్టమర్) తప్పనిసరి. ఇందులో అక్టోబర్ 31 వరకు గడువు ఉంది. ఫాస్టాగ్ సేవలను అందించే సంస్థలు ఈ గడువులోగా మూడు నుంచి ఐదేళ్ల క్రితం జారీ చేసిన అన్ని ఫాస్టాగ్స్‌కి కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫాస్టాగ్‌కు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందులో ముఖ్యమైనది ఫాస్టాగ్ కేవైసీ. ఈ ప్రక్రియ ఆగస్టు 1న ప్రారంభమవుతుంది. ఫాస్టాగ్ కస్టమర్లు ఎన్పీసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ వ్యవధిలో వారి కేవైసీని అప్‌డేట్ చేసేలా చూసుకోవాలి.

**ఆగస్టు 1 నుంచి కొత్త ఫాస్టాగ్ నిబంధనలు..**

- ఐదేళ్లకు పైబడిన ఫాస్టాగ్‌లను కచ్చితంగా మార్చాలి.
- మూడేళ్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ అప్‌డేట్: మూడేళ్ల క్రితం జారీ చేసిన ఫాస్టాగ్ లకు కేవైసీని అప్‌డేట్ చేయాలి.
- వాహన వివరాల అనుసంధానం: వాహన రిజిస్ట్రేషన్ నంబర్, ఛాసిస్ నంబర్ తప్పనిసరిగా ఫాస్టాగ్‌తో అనుసంధానం చేయాలి.
- కొత్త వాహన రిజిస్ట్రేషన్ అప్డేట్: కొత్త వాహనాన్ని కొనుగోలు చేసిన 90 రోజుల్లోపు రిజిస్ట్రేషన్ నంబర్‌ని అప్‌డేట్ చేయండి.
- డేటాబేస్ వెరిఫికేషన్: ఫాస్టాగ్ ప్రొవైడర్లు తమ డేటాబేస్లను వెరిఫై చేయాలి.

**ఇలా చేయకపోతే రెట్టింపు ఛార్జీలు..**

టోల్ వసూలుపై నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) కొన్ని రోజుల క్రితం కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. విండ్‌స్క్రీన్ మీద ఫాస్టాగ్‌ని అతికించని వాహనాలకు ఇకపై రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అంటే ఇక నుంచి ఫాస్టాగ్‌ని కచ్చితంగా విండ్‌స్క్రీన్‌కి అతికించాలి.

మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టిన ఆర్‌ఎఫ్‌ఐడీ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టెమ్ ఫాస్టాగ్ జాతీయ రహదారులపై అన్ని వాహనాలు టోల్ ప్లాజాలను దాటడానికి తప్పనిసరి. విండ్ స్క్రీన్‌పై ఫాస్టాగ్‌లు లేని వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆలస్యాన్ని కలిగిస్తాయని, ఇతరులకు అసౌకర్యాన్ని కలిగిస్తాయని ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. అందుకే ఛార్జీలను రెట్టింపు చేయాలన్న నిర్ణయం తీసుకున్నట్టు వివరించింది.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి

ఘనస్వాగతం పలికారు. అధికారులతో కలిసి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గవర్నర్‌ను రిసీవ్ చేసుకున్నారు. శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు గవర్నర్. అనంతరం పలువురు కిషన్ రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇక 1957 ఆగస్టు 15న త్రిపురలోని రాజకుటుంబంలో జన్మించారు జిష్ణుదేవ్ వర్మ. రామ జన్మభూమి ఉద్యమ సమయం 1990లో ఆయన బీజేపీలో చేరారు. అప్పటి నుంచి పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. 2018 నుంచి 2023 వరకు త్రిపుర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. త్రిపుర ప్రభుత్వంలో మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. అంతేకాదు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్‌గా పనిచేశారు జిష్ణుదేవ్ వర్మ. ఇక గత సంవత్సరం జరిగిన త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. తాజాగా బీజేపీ నేతృత్వం లోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది.

# రాష్ట్రంలో నాలుగైదు రోజులపాటు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లు వీచే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో గాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఆగస్టు 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## వరద నీటిని ఒడిసి పట్టేది ఎన్నడూ.

దేశంలో అతివృష్టి లేకుంటే అనావృష్టి. నిన్నమొన్నటి వరకు రుతుపవనాలు కోసం నిరీక్షించి విసిగిపోగా ఇప్పుడు ఎడతెరిపిలేని కుంభవృష్టితో మునిగితేలవలసి వస్తోంది. గత కొన్ని రోజులుగా అసోం, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ , హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలు వర్షాల బీభత్సాన్ని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో గత వారం రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రాణనష్టం, ఆస్తుల నష్టం సంభవిస్తోంది. 2019లో రుతుపవనాల వల్ల వచ్చే భారీ వర్షాలు, వరదల కారణంగా దేశం మొత్తం మీద రూ. 57,000 కోట్ల వరకు నష్టం ఏర్పడగా, ఒక్క తమిళనాడులోనే రూ. 26,000 కోట్ల వరకు నష్టం జరిగింది. దాదాపు 13 రాష్ట్రాలు వరద నీటిలో తేలియాడాయి. ఇంత జరిగినా వరద నీటిని మళ్లించి పదిలపర్చుకునే విధానాలు దేశంలో లేకపోవడం పెద్దలోపం. కుంభవృష్టితో రిజర్వాయర్లలో నీరు ప్రమాదస్థాయి దాటిపోతుండడంతో గేట్లు బార్లాతెరిచి వరదనీటిని బయటకు పంపవలసి వస్తోంది. ఆ నీరంతా వృథాగా సముద్రం పాలవుతుందే తప్ప నిల్వ చేసుకోలేకపోతున్నాం. స్తారంగా వానలు కురిశాయి. గోదావరి ఉప్పొంగి ప్రవహించింది. అయినా నీటి వనరులు పూర్తి స్థాయిలో నిండలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పంటలకు జీవం పోసినప్పటికీ భవిష్యత్తులో ఎలా ఉంటుందన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. ఈ సీజన్‌లో నీటి వనరులు పూర్తి స్థాయిలో నిండి ఉంటే వానాకాలం సీజన్ పంటలపై ధైర్యంగా ఉండే అవకాశం ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. మళ్లీ వేసవిలో నీటి వనరులు ఎండిపోయి అల్లాడిపోవలసి వస్తోంది. ఇప్పుడు భారీగాచేరుతున్న వరద నీటిని నిల్వచేసుకోలేమా? ఈ మేరకు ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నాలు చేయడం లేదు? అన్న ప్రశ్నలు వెంటాడుతున్నాయి. దేశం లో నాలుగు మాసాల వ్యవధిలో 80% వర్షపాతం ద్వారా నీరు సమకూరుతుంది. అయితే వాతావరణ మార్పుల వల్ల రుతుపవనాల సమయంలో చాలా తక్కువ వ్యవధిలో ఎడతెరిపిలేని వర్షపాతం సంభవించి వరదలు ముంచెత్తుకు వస్తున్నాయి. జులై 25 వరకు వరద ప్రవాహం రిజర్వాయర్లలో ఎంత చేరిందో ఎంత బయటకు వృథాగా సముద్రం పాలయిందో పరిశీలిస్తే చాలా వరకు నీటిని ఆదా చేసుకోలేకపోతున్నామన్న ఆవేదన కలగక మానదు. ఉదాహరణకు గోదావరిలో ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరు నుంచి భారీగా ప్రవాహం రావడంతో ధవళేశ్వరం నుంచి 13.17 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెట్టవలసి వచ్చింది. 24 వతేదీ వరకు 393 టిఎంసిలు సముద్రం లోకి చేరగా, 25వ తేదీ నాటికి మరో 125 టిఎంసిలు సముద్రం లోకి చేరాయి. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఎత్తి 18,746 క్యూసెక్కుల నీటిని బయటకు విడిచిపెట్టారు. సెంట్రల్ వాటర్ కమిషన్ డేటా ప్రకారం ప్రాజెక్టుల ద్వారా నీటి నిల్వ సామర్థం 257 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బిఎంసి) నుంచి 325 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు ఉంటోంది. సగటు వార్షిక వర్షపాతం 3880 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా పరిగణిస్తే దాదాపు 2000 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు వర్షపాతం నీరు నిల్వకాకుండా వృథాగా పోతోంది. దాదాపు 50 ఏళ్ల తరువాత ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో గత మార్చిలో ప్రపంచ నీటి సదస్సులో ప్రాజెక్టుల బలోపేతం పైన, నీటి నిల్వపైన చర్చలు జరిగాయి. నీటి సంరక్షణ, భద్రతపై అమలు చేయాల్సిన కార్యాచరణ పైనా భారత్‌తోపాటు దాదాపు 164 దేశాల ప్రభుత్వాలు ప్రతిపాదనలు సమర్పించాయి. మరి ఈ ప్రతిపాదనలు ఎంతవరకు కార్యాచరణలోకి వస్తాయో ఆలోచించాల్సిందే. భారీ వర్షాల వల్ల ముంచుకొచ్చిన వరద నీటిని క్రమబద్ధీకరించి నిల్వ చేసుకునే ఏర్పాట్లు లోపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో 'నీటిని పదిలపరుచు సద్వినియోగించు' అనే లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించక తప్పదు. వర్షాలు, వరదల వల్ల తీర మైదానాలు రీఛార్జి అవుతుంటాయి. అలా రీఛార్జి అయ్యే నీటి కన్నా ఎక్కువగా తోడేస్తే అవి మురికి నీళ్లుగా మారతాయి. అత్యంత విలువైన జలసిరి నశించక తప్పదు. నగరాలు, పట్టణాల్లో, పరిశ్రమల్లో వ్యవసాయంలో అవసరాలకు మించి నీటిని విచక్షణారహితంగా తోడేయడంతో నదులు ప్రవాహం తగ్గి క్షీణిస్తున్నాయి. ఉదాహరణకు తమిళనాడులోని తమిళ బరణి నది తిరునల్వేలి, తూతుకుడి, నగరాల మీదుగా 100 కిమీ పొడవునా ప్రవహిస్తోంది. ఈ రెండు నగరాల జనాభా మిలియన్‌కు పైగా ఉంటుంది. రోజుకు ఒక్కొక్కరికి తలసరి 100 లీటర్ల నీరు అవసరం అవుతుంది. నది ఒడ్డున కట్టడాల ప్రాంతాన్ని మినహాయిస్తే 75 కిమీ వరకే నది ప్రవహిస్తోంది. నదికి రెండు వైపులా కిలోమీటరు పరిధిలో స్వచ్ఛమైన నీటిని పదిలం చేయవచ్చు. ఈ నదీ ప్రవాహప్రాంతం (75కిమీ) 50% వరకు వాన నీటిని గ్రహిస్తుంది. అంటే ఏటా 100 సెం.మీ వంతున వర్షపాతాన్ని గ్రహిస్తుందని చెప్పవచ్చు. రుతుపవనాల సమయంలో వరదకు నీటిమట్టం 4 మీటర్ల వరకు పెరిగి ప్రవాహ ప్రాంత మైదానంలో 3 మీటర్ల లోతున నీరు ఇంకుతుంది. దీని వల్ల 15 నుంచి 50% పరిమాణంలో నీటి లభ్యత చేకూరుతుంది. ఈ విధంగా పట్టణ అవసరాలకు ఈ నీరే ఉపయోగపడుతుంది. కానీ ప్రవాహమైదానంలో కట్టడాలు అక్రమంగా పుట్టుకొస్తున్నాయి. ఫలితంగా నీటి సమస్య ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి.

# వంశీ సేవలు చిరస్మరణీయం

**– ఆరాధ్యుడుగా మారబోతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ**

**– 700లపై చిలుకు ఆపరేషన్లు.. సీఎం రేవంత్ దారిలో తనదైన ముద్ర**

**– రవికుమార్ నాజా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**



వనపర్తి నియోజకవర్గం, జూలై 31 (తీన్మార్ న్యూస్): అచ్చంపేట అత్యంత వెనుక బడిన అనామక జనం, అమాయక ప్రభంజనం అనేలా అక్కడి ప్రజల తీర్పు ఉంటుంది. అనేలా డాక్టర్ వంశీ కృష్ణ కు వారు పట్టం కట్టిన తీరు. అదేవిధంగా ప్రజా సేవలో ఎంత మునిగినా పరిపక్వత ఎంత నేర్చినా అక్కడి ప్రజలు మాత్రం అనామకంలోనే జీవిస్తారు. అత్యంత ఉత్తమమైన తీర్పునిస్తారు అంటున్నారు ఐఎన్టియుసిఫెడరేషన్ జాతీయ నాయకులు ఎల్కచెను సాయిబాబ. ప్రజలు గతంలో ఎమ్మెల్యే వంశీని ఓడించినప్పటికీ తిరిగి అతనికి పట్టంకట్టిన తీరు తీర్పు చూస్తే ఔరా అనిపిస్తుంది. ఎందుకంటే ప్రజా తీర్పును అంచనా వేయగలం కానీ మార్పు చేయలేము. అలాగే ఓడించిన ప్రజలే పట్టం కట్టటం అంటే అది మామూలు విషయం కాదు. అటువంటి ప్రజలకు నేడు వంశీ చేస్తున్న సేవను ఇంకా తక్కువే ఇంకేదో చేయాలి అనే ద్యాసలో ఆయన వెళుతున్న తీరు మామూలుగా ఉండదు. ఒకరోజు ముఖ్యకార్యకర్తల మీటింగ్ జరుగుతున్న క్రమంలో మీరు నన్ను పలకరిస్తే నేను మిమ్మల్ని పట్టించుకోలేదు అనే ఆలోచనే మీకు వద్దు మీరు చేసే ప్రతిపనిని నేను చూస్తూనే ఉంటా.. సరియైన నాయకుడు అంటే పనిచేస్తూ వెళ్ళేవాడు. నన్ను గుర్తించట్లేదు అనేవాడు ఎప్పటికి నాయకుడు కాలేడు అని చెప్పాడు. అదేక్రమంలో మా మండల ప్రెసిడెంట్ చందు నాయక్ మండలంలో ఓ కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టేందుకు యంపిపి తో కొట్టించాలని అక్కడి ప్రజలు అంటుంటే లేదు ఐఎన్టియుసి ఫెడరేషన్ మండల ప్రసిడెంట్ చందూతో కొబ్బరికాయ కొట్టండి అన్నారంటే ఆయన కార్యకర్తలను ఎంతలోతుగా పరిశీలిస్తాడో అలోచించాలి. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో 700 ల ఉచిత వివిధ రకాల ఆపరేషన్లు చేయటమంటే మామూలు విషయం కాదు. అక్కడి ప్రజల గుండెల్లో చిరస్తాయిలో నిలిచిపోయేలా తన సేవలు ఉన్నాయంటే అర్థం చేసుకోవాలి. అలాగే సీఎం రేవంత్ రెడ్డి మార్గంలో తనపయనం కూడా అలాగే ఉంటుంది. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ప్రతి సారి దాదాపుగా తాను ఫ్లైట్ ఎక్కేవరకు తనతో పాటు నేనే ఉండేవాన్ని ఆ సందర్భంలో అనేక అంశాలు చెప్పేవారు. అదే వర్క్ స్టైల్ మన అచ్చంపేట ఎమ్మెల్యేలో నాకు కనిపిస్తుంది. ఇంకా ఎలా చెప్పినా ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ముద్ర మాత్రం ప్రజల్లో చిరస్థాయిలో ఉంటుంది అనిమాత్రం చెప్పగలనంటూ సాయిబాబా నాతో పంచుకున్నారు అనీ నాజా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుద్ధారం రవికుమార్ అన్నారు.

# మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాల ర్యాలీని జయప్రదం చేయండి




నేరేడుచర్ల, జులై 31 (తీన్మార్ న్యూస్ ): సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా సంఘాల పిఓడబ్ల్యూ, పి వై ఎల్, పిడిఎస్యు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న గంజాయి మద్యం వాటి గురించి ప్రజల్లో చైతన్యం తేవాలంటూ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు మద్యం , మత్తు పదార్థాల భారీలో పడి యువత ప్రజలు తమ అమూల్య జీవితాలను కోల్పోతున్నారని అన్నారు నిషేధించి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. వెంటనే నిషేధించి ప్రజలకు అనుకూలంగా ప్రజా పరిపాలన సాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షురాలు చెన్నబోయిన లక్ష్మి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పి డి ఎస్ వి నాయకులు రెడ్డిపల్లి వినయ్ మాట్లాడడం జరిగింది.

# మాజీ మంత్రి నిరంజన్ అహంకార మాటలు తగ్గించుకో

**బెదిరిస్తే బెదురడానికి నీ పార్టీ కార్యకర్తను కాదు**

**తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్**



పెబ్బేరు, జూలై 31 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీవు బెదిరిస్తే బెదురుకోవడానికి నేను మీ పార్టీ కార్యకర్తను కాదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తను నీ అహంకార ధోరణికి ప్రజలు ఓట్ల రూపకంలో బుద్ధి చెప్పినా కూడా నీ తీరు మారలేదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీవు బెదిరిస్తే నేను బేదిరే రకం కాదని క్రమశిక్షణతో నీతినిజాయితితో కూడుకున్న నికార్సైన తెలుగుదేశం పార్టీ నాయకుడినని అన్నారు. బుదవారం పెబ్బేరు పట్టణంలో జరిగిన ఒక ప్రవేట్ షాప్ పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా రావడం జరిగినదనీ, ఆ కార్యక్రమానికి షాపు యజమాని ఆహ్వానం మేరకు నేను కూడ పోవడం జరిగిందని, కార్యక్రమం తగనంతరం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నన్ను దగ్గరికి పిల్చుకొని కార్యకర్తల మధ్యలో ఉండి నీవు రాజకీయాలు ఎక్కువ చేస్తున్నావు సోషల్ మీడియాలో మరియు వార్త పత్రికలలో రాజకీయ విమర్శలు ఎక్కువ చేస్తున్నావని జాగ్రత్తగా ఉండమని బెదిరించడం జరిగిందని రామన్ గౌడ్ అన్నారు. దానికి ధీటుగా నేను కూడా మాట్లాడటం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్యలో మాట్లాడితే రామన్ గౌడ్ బయపడుతాడు అనుకున్నవా బెదిరిస్తే బెదిరేవాడు కాదని నేను రాజకీయాల్లో విలువలతో కూడుకున్న రాజకీయాలు చేస్తానని నీవు బెదిరిస్తే బయపడటానికి నీ పార్టీ కార్యకర్తను అనుకున్నావా అని దీటుగా సమాధానం చెప్పినట్టు ఆయన తెలిపారు. అప్పట్లో అధికార మదంతో ప్రజలను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెడితే ఓట్ల రూపకంతో ప్రజలు బుద్ధి చెప్పినా కూడా మీ అహంకారం ఇంకా తగ్గలేదని, వనపర్తి జిల్లాలో నీవు చేసిన అరాచకాలకు ఎన్నికల ఫలితాల నాడు ప్రజలు ఆవేశంతో నీపై దాడి చేసిన సంఘటన అప్పుడే మర్చిపోయావా అని విమర్శించారు. నన్ను వ్యక్తిగతంగా చూస్తాను అన్నావు నీ వ్యకిగత విషయాలు కూడా నాకు తెలిసిందే, నేను కూడా సిద్ధమే మంత్రి నిరంజన్ రెడ్డి మన ఇద్దరిలో ఎవరి రాజకీయ జీవితం ఏమిటో పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా సమయం తేదీ నీవే చెప్పాలని దానికి నేను ఎప్పుడైనా సిద్ధమే అని రామన్ గౌడ్ అన్నారు.

# ఎస్పీని సత్కరించిన తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు



వనపర్తి నియోజకవర్గం, జూలై 31 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా తీన్మార్ మల్లన్న టీం. అధ్యక్షులు విజయ్ యాదవ్. బుధవారం వనపర్తి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు కిషన్, రవి నాయక్, మోహన్, ఎమ్మార్పీఎస్ నాయకులు గట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు

**రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**

**బ్యాంక్ లు తక్షణమే రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి**

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**




మహబూబ్ నగర్ జిల్లా, జులై 31(తీన్మార్ న్యూస్): బ్యాంక్ మేనేజర్ అధికారులు రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని, రుణమాఫీ అయిన ప్రతి రైతులకు తక్షణమే కొత్త రుణాలు అమలు చేసి ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం కేంద్రంలో బుధవారం వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమై రైతులతో కలిసి వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల జీవితాలలో వెలుగులు నింపారని కోరారు. రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇచ్చి బ్యాంకర్ల రైతులకు అండగా నిలవాలని సూచించారు. బ్యాంక్ అధికారులు రుణాలు మాఫీ అయిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతినిత్యం ఆరోపణలు వినిపిస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదనిఅన్నారు. బ్యాంకు అధికారులు తెలియపరుస్తూ కొన్ని సంకేతిక కారణాలవల్ల రుణాల మాఫీ విషయంలో కొద్దిగా ఆలస్యం జరుగుతుందని రైతులందరికీ కొత్త రుణాలు ఇస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం హంగు ఆర్భాటాలకు సరిపోయింది తప్ప చేసింది ఏం లేదనికోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తుండడం పట్ల ప్రభుత్వానికి వ్యవసాయం రంగం బలోపితం కోసం సీఎం కృషి చేస్తున్నాడని తెలిపారు. దేశ చరిత్రలోనే వ్యవసాయ రంగానికి బడ్జెట్లో రూ 72 వేల కోట్లు కేటాయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి దక్కుతుందని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పి.మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రైతులు నారాయణరెడ్డి, బీసం పద్మనాభ రెడ్డి, తోళ్ల బలరాం నాయిడు, హేమ సుందర్ రెడ్డి, గట్టు యాదవ్, ముంత బాల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ అప్డేట్

నల్గొండ: ఎగువున శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి జలకళను సంతరించుకోవడనీతో మూడు గేట్లు పైకి ఎత్తి 79 వేల 956 క్యూసెక్కుల నీటిని దిగువనున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వదులుతున్నారు. ఈ క్రమంలో సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 590 అడుగులకుగాను.. ప్రస్తుతం 515 అడుగులకు చేరింది. ఇక.. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 312 టీఎంసీ లకు గానూ.. ప్రజెంట్ 140 టిఎంసి గా ఉంది. కృష్ణా ట్రిబ్యునల్ ఆదేశాలతో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాగునీటి అవసరాల కోసం 5 వేల 944 క్యూసెక్కులను విడుదల చేస్తునీడగా.. అలాగే.. హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి అవసరాల కోసం ఏఎంఆర్పీ ప్రాజెక్టుకు 800 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది.

# సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్**



వనపర్తి నియోజకవర్గం, జూలై 31 (తీన్మార్ న్యూస్): సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్ళు స్థలం, బడ్జెట్ ఉన్న నిర్మాణానికి నోచుకోని వనపర్తి ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహం శిథిలావస్థలో పెద్దమందడి బాలుర వసతిగృహం అరకోర వసతులతో వీపనగండ్ల, పెబ్బేరు బీసీ హాస్టళ్ళు వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఎస్ఎఫ్ఐ నేతలు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, కుమార్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ పార్మర్ తొలగించాలి



**– ఆందోళన చేపట్టిన ప్రజలు**

మల్దార్ రావు: మండల కేంద్రమైన తాడిచెర్లలోని 12వ వార్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ పార్మర్ ను తొలగించాలని బుధవారం స్థానిక ప్రజలు ఆందోళన చేపట్టారు. ట్రాన్స్ పార్మర్ షాట్ సర్క్యూట్ ద్వారా షాక్ వస్తుందని, ట్రాన్స్ పార్మర్ ఇక్కడి నుంచి తొలగించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని గతంలో పాలకులకు, అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రాణనష్టం జరిగితే కానీ పట్టించుకోరాని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్ పార్మర్ షిఫ్ట్ చేయాలని కోరారు. లేదంటే సబ్ స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు

### వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ
### ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి

ములుగు, జులై 31 (తీన్మార్ న్యూస్): ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి లు పేర్కొన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం లోని ఎస్ బి ఐ మొదటి అంతస్తులో జరిగిన ఎల్డిఎం టి.రాజ్ కుమార్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి లు ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి లు మాట్లాడుతూ రాజ్ కుమార్ అత్యుత్తమంగా పనిచేసి మంచి గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. రాజ్ కుమార్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చు కున్నారని అన్నారు. దంపతులను, బ్యాంకు అధికారులు, వివిధ



శాఖల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజిఎస్ ప్రవీణ్, ఆర్ఎస్ శ్రీనివాస్, అన్ని బ్యాంకుల బిఎమ్‌లు, హైదరాబాద్, లండన్ నుండి రాజ్ కుమార్ బంధువులు, స్నేహితులు హాజరయ్యారు.

# గారకుంటతండ వద్ద సాగర్ కాల్వ పై బ్రిడ్జి వేయాలి

### పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

గరిడేపల్లి, జూలై 31 (తీన్మార్ న్యూస్): గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్ వేయటం వలన ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గెలిచిన ఏడు నెలలలోనే డబుల్ రోడ్ వేయిస్తున్న మంత్రివర్యులు ఉత్తమ్ కి సిపిఐ పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నదని, అదే మార్గంలో గారకుంటతండ వద్దనున్న సాగర్ కెనాల్ పై గూనలు కాకుండా బ్రిడ్జి నిర్మిస్తేనే, ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుందని, సాగర్ కాల్వ పై వెంటనే బ్రిడ్జిని నిర్మించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మంత్రి ఉత్తమ్ నీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు నూతనంగా రోడ్ నిర్మిస్తున్న,నిర్మాణ పనులను, ఆయనతో పాటు రైతు సంఘం నాయకులు ప్రయాణీకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాగర్ కాల్వ పరిధిలో ఆయకట్టు ఎక్కువ గా ఉన్నదని, పరెడ్డిగూడెం, గారకుంటతండ, కొండాయిగూడెం, గంగానగర్, గానుగబండ, హనుమంతుల గూడెం గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాల సాగుకు ఈ కాల్వ ద్వారానే నీళ్లు వెళ్ళవలసి వున్నదని,



గతంలో ఈ గునలలో నీళ్లు పట్టక రోడ్ మీదకి వచ్చి ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారని, సరిపడా నీళ్లు రాక రైతులు ఇబ్బంది పడ్డారని ఈ కారణం తో నీళ్లు ఉండి కూడా పంటలు ఎండి పోయాయని, గతంలో రైతులు, ప్రయాణీకులు పడ్డ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని గూనలు కాకుండా బ్రిడ్జిని నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, పోకల సాంబయ్య, కానుగు కోటయ్య శంకర్, హేమ్లా, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక క్రమశిక్షనే మనకు రక్ష

### ఆర్థిక అక్షరాశ్యతా కేంద్రం పరకాల ఆధ్వర్యంలో
### సైబర్ నేరాల పట్ల అవగాహన
### లోన్ యాప్స్ తో తస్మాత్ జాగ్రత్త
### మారపెల్లి క్రాంతి కుమార్
### ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్



శాయంపేట, జులై 31 (తీన్మార్ న్యూస్): బుధవారం శాయంపేట మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో వివోఏ మహిళ సంఘాల కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ మారపెల్లి క్రాంతి కుమార్ పాల్గొని సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు నిత్యం అప్పుల ఊబిలో చిక్కుకొని అప్పుల బారి నుండి బయటపడలేక పోతున్నారన్నారు. మానవ జీవితం మొత్తం కూడా ఏ పని చేయాలన్నా ఇల్లు కట్టుకోవాలని, పిల్లల వివాహాల కోసం, చదువుల కోసం, వైద్యం కోసం, ఇలా ఏ పని మొదలు పెట్టినా అప్పు, అప్పు అని ఒకరి దగ్గర చేయి చాపాల్సిన పరిస్థితి, ఇదంతా చేసినా కూడా ఒకవేళ కుటుంబంలోని సంపాదించే వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంటుంది ప్రతీ ఒక్కరికీ జీవిత బీమా ఉండాలని, ఈ బీమా కేవలం సంవత్సరం కి ఒక సారి టీ తాగే డబ్బులు బ్యాంక్ లో పెట్టుబడి పెడితే ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల బీమా ఉంటుంది. మరియు పీఎం జీవన జ్యోతి భీమా యోజన, ఆటల్ పెన్షన్, సుకన్య సంవృద్ధి యోజన, మరియు అనేక ఇన్స్యూరెన్స్ లు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ ఖాతా వివరాలు, ఓ టీ ఫీ వివరాలు అడిగితే చెప్పవద్దు అని తెలియజేశారు. ముఖ్యంగా యువత డబ్బుల కోసం ఫోన్ లో ఉన్న మనీ ఆప్స్ ద్వారా లోన్ తీసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కాబట్టి పిల్లలపై తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపి వారి కదలికలను గమనించాలని తెలియజేశారు, మరియు ఆన్లైన్ మోసాల బారిన పడిన వారు వెంటనే సైబర్ క్రైమ్ ని ఆశ్రయించాలని మరియు బ్యాంక్ వారికి వెంటనే సమాచారం ఇచ్చినట్లు అయితే మీ డబ్బు ను కాపాడడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీధర్ రెడ్డి, మరియు సీసీ కేదార్, మహిళా అధ్యక్షురాలు, వీ వో లు మరియు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ 2 విజయ్ పాల్గొన్నారు.

# నెహ్రూ మొదలుకొని రేవంత్‌రెడ్డి దాకా కాంగ్రెస్ పేదల పక్షం

### రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ పార్టీ
### రుణమాఫీ పొందిన రైతులందరికీ కొత్త రుణాలను ఇవ్వాలి
### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి



వనపర్తి నియోజకవర్గం, జూలై 31 (తీన్మార్ న్యూస్): నాటి ప్రధాని నెహ్రూ మొదలుకొని నేటి తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాక కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతులు, రైతు కూలీల పక్షంగా నిలిచి దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలను సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిందని వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సాధ్యం కాని హామీలను ఇచ్చిన ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని నట్టేట ముంచిందని 2023 డిసెంబర్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలలో ప్రధానమైనది రెండు లక్షల రుణమాఫీ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం ఉంచి ఓట్లు వేసి రాష్ట్ర రైతాంగం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని ఆయన అన్నారు. రుణమాఫీ పొందిన రైతులందరికి బ్యాంకులు, కోఆపరేటివ్ సొసైటీలు తిరిగి వెంటనే ఈ సీజన్‌కు రైతులకు ఉపయోగపడే విధంగా పంట రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ప్రతి రోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వివిధ శాఖల మంత్రులను కలిసి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులను సేకరిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డికి వనపర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిందంటే ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటికే 16,527 మంది రైతులకు 154 కోట్ల రూపాయల రుణమాఫీ పొందారని ఆయన గుర్తు చేశారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### *1,50 వేల రూ. రుణమాఫీ.. రైతులు సంతోషంతో సంబరాలు*

అమరచింత, జులై 31 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని స్థానిక జూరాల ప్రాజెక్టు దగ్గర ఎడమ కాలువ దగ్గర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతులకు ఒక్క లక్ష యాభై వేల రూపాయలు రుణమాఫీ అయినందున సంతోషంతో రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిడి శ్రీహరి చిత్రపాటాలకు పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజ్ గౌడ్, వనపర్తి




జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అయూబ్ ఖాన్,అమరచింత మండలం అధ్యక్షులు మహేందర్ రెడ్డి చింతారెడ్డిపల్లి వెంకటరెడ్డి అమరచింత మండలం రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోలకు వినతి పత్రాలు అందజేసిన ముదిరాజ్ నాయకులు





చెన్నారావుపేట, జులై 31 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలంలో బుధవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలతో, ఖానాపురం మండల అధ్యక్షులు, అన్నెబోయిన, లింగయ్య మరియు చెన్నారావు పేట్ మండల అధ్యక్షులు, హంస విజయరామరాజు ల ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, మత్స్య సహకార సంఘం వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చోప్పరి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, నీరటి, సదానందం, జిల్లా యువత, అధ్యక్షులు, పోలు, అమర్ లు పాల్గొని ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ అభయాస్తములో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఎమ్మార్వోలకు వినతి పత్రం సమర్పించ నైనది. ఇందులో పాల్గొన్న నాయకులు, భాష బోయిన ఐలయ్య, భైరబోయిన ఐలేష్, చింతకాయల నరేందర్ హంస నరేష్, లక్క కుమారస్వామి, ముత్యం రాజు, హంస సాంబయ్య, సంఘ నాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ములుగు, జులై 31 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ, కేజిబివిపి, గురుకుల హాస్టల్ల నిర్వహణపై సంబంధిత అధికారులతొ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ %శ్రీ%తొ కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హాస్టల్లో ఉన్న సౌకర్యాలు ఎలా ఉన్నవని హాస్టల్ల వారీగా సమీక్షించారు. హాస్టల్ లో విద్యార్థినిలకు వేడి నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని హాస్టల్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నిరంతరం విద్యుత్తు సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని హాస్టల్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతతొ కూడినది అందించాలని ఆదేశించారు.



విద్యార్థుల విద్యా ప్రమాణాలపై శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా ఉదయం, సాయంత్రం చదవడం, రాయడం హాస్టల్లలో చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిసిపాల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబరస్తాన్ ను పరిశీలించిన వక్ఫ్ బోర్డు అధికారులు

### సమాధులు ధ్వంసానికి కారకులపై చర్యలకు డిమాండ్

ఆత్మకూరు, జూలై 31 (తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రమైన పట్టణంలోని సర్వే నంబర్లు ఒకటి, రెండు, 517లో రెండు ఎకరాల రెండు గుంటలలో ఉన్న అతి పురాతనమైన కబరస్థాన్ లో సమాధులను ధ్వంసం చేసిన వారిపై కఠినమైన



చర్యలు తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు, యువకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సిరాజ్ పాషా బుధవారం ఆత్మకూరులోని సమాధులు ధ్వంసం చేయబడ్డ కబరా స్థాన్ ను




ధ్వంసమైన సమాధులను పరిశీలించారు. స్థానిక ముస్లిం మత పెద్దలు యువకులతో కలిసి తహసిల్దార్ రాజుని, ఎస్ ఐ నరేందర్ ని కలసి కేసు పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఖాభారస్థాన్ లో జేసిబీతో సమాధులను ధ్వంసం చేసిన వారిపై పక్షం రోజులు అవుతున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమాధులు ధ్వంసం విషయమై ఇదివరకే కేసు నమోదు అయ్యిందని విచారణ చేపడుతున్నామని త్వరలోనే దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. కేవలం ఒకే ఒక్క వ్యక్తి స్వార్థం కోసం సమాధులను ధ్వంసం చేసి రోడ్డును నిర్మించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ముస్లిం మత పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే యూ టర్న్

హైదరాబాద్: కొద్ది రోజుల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మళ్లీ భారత రాష్ట్ర సమితి వైపు చూస్తున్నారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన కేటీఆర్ ను కలిశారు. ఆ దృశ్యాలు వైరల్ అయ్యాయి. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని కృష్ణమోహన్ రెడ్డి కేటీఆర్‌కు చెప్పినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో కేసీఆర్‌ను కలుస్తానని కృష్ణమోహన్ రెడ్డి చెబుతున్నారు. వరుసగా రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలపొందిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ వైపు చూశారు. రేవంత్ రెడ్డితో సమావేశమై.. నియోజకవర్గ అభివృద్ధి కోసం హామిలు తీసుకున్న తర్వతా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే కాంగ్రెస్ లో చేరిన తర్వాత ఆయనకు వర్గ పోరు అధికమయింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సరితా తిరుపతయ్య వర్గం ఆయన రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఒకప్పుడు బీఆర్ఎస్‌లోనే కీలక నేతగా ఉన్న సరితా తిరుపతయ్యా.. తర్వాత బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో విబేధించి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి చేరినా ప్రాధాన్యత తగ్గబోదని సరితా తిరుపతయ్యను రేవంత్ రెడ్డి బుజ్జగించి పార్టీలో చేరికలను కొనసాగించారు. అయితే కాంగ్రెస్‌లో చేరితే.. అటు తన క్యాడర్ కు ఇటు కాంగ్రెస్ క్యాడర్ కూ కాకుండా పోయినట్లు అవుతుందన్నట్లుగా కృష్ణమోహన్ రెడ్డి పరిస్థితి ఉండటంతో ఆయన ఆలోచించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాల కారణంగా పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు డబ్బులకు ఆశపడి చేరుతున్నట్లుగా కొంత మంది ప్రచారం చేస్తున్నారు. దీంతో వారు మరింత అసంతృ?ప్తికి గురవుతున్నారు. పార్టీలో చేరేటప్పుడు ఇచ్చిన ప్రాధాన్యం.. చేరిన తర్వాత ఇవ్వడం లేదని ఫీలవుతున్నారు. పార్టీ మారి తప్పు చేశామా అన్న పరిస్థితికి రావడంతో వీలైనంత ఎక్కువగా వెనక్కి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకునేలా రాజకీయ వ్యూహం ఖరారు చేసిన రేవంత్ రెడ్డికి దానిని అమలు చేయడంలో మాత్రం.. ఇబ్బందులు పడుతున్నారు. చేరిన వారు కూడా వెనక్కి పోతూండటం ఆసక్తికరంగా మారింది.

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి

**యువతకు పిలుపునిచ్చిన ఏసీపీ దేవేందర్ రెడ్డి**

హనుమకొండ, జులై 31 (తీన్మార్ న్యూస్)::సమాజాభివృద్ధికి ఆటకంగా మారిన గంజాయి, డ్రగ్స్, మాదక, ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని హనుమకొండ ఏసీపి దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

బుధవారం హనుమకొండ ఏసీబీ కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన 'డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు' అనే పోస్టర్ ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న వయసులోనే యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న అనేక ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నగరంలో విస్తృతంగా తనిఖీలు జరుగుతున్నాయని, యువత చెడు వ్యసనాలకు పాల్పడి జైల్ పాలు కావద్దని, కోరారు. నగరంలో గంజాయి, డ్రగ్స్, ద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, నాయకులు నవీన్ పాల్గొన్నారు.




# పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఘనంగా సన్మానం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కమాండెంట్ బి రామ్ ప్రకాష్**

మామునూరు, జులై 31 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలోని నాలుగో బెటాలియన్లో విధులు నిర్వహించిన సిబ్బంది పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన ఏవిఎన్ రెడ్డి, ఏఆర్ఎస్ఐ, వెంకట స్వామి, మరియు సయ్యద్ శంషు కుక్ ల పదవీ విరమణ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బెటాలియన్ కమాండెంట్ రామ్ ప్రకాష్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్ఐ ఏవియన్ రెడ్డి , ఏఆర్ఎస్ఐ వెంకటస్వామి మరియు శంషు కుక్ లు పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎంతో సేవ చేశారని వారు చాలా క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వర్తించారని వారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాస్, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, కిరణ్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, రమేష్, చంద్రన్న, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రుణ మాఫీ సహాయ ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

ములుగు, జులై 31 (తీన్మార్ న్యూస్): రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. బుదవారం ములుగు వ్యవసాయశాఖ కార్యాలయంలోని రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రుణమాఫీలో పేర్లు లేని రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. రుణమాఫీలో పేరు ఉన్న ప్రతి రైతు బ్యాంకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏ డి శ్రీపాల్, ఎంఏఓ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయికి జాబు వచ్చిందని ట్రీట్ అడిగాడు.

**తరువాత అత్యాచారానికి ఒడిగట్టాడు**

**చిన్ననాటి స్నేహితుడి ఘాతుకం**

రంగారెడ్డి: వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలో సాఫ్ట్వేర్ యువతిపై అత్యాచారం జరిగింది. హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీకి చెందిన చిన్ననాటి స్నేహితుడు గౌతంరెడ్డి మరియు మరో వ్యక్తి అత్యాచారం కి పాల్పడ్డారు. సాయంత్రం బాధితురాలు, గౌతమ్ రెడ్డి ఓంకార్ నగర్ లో ఉన్న బొమ్మరిల్లు గ్రాండ్ రెస్టారెంట్ కి వచ్చారు, అక్కడే అనంతరం బార్ లో ఇద్దరు మద్యం సేవించి హోటల్లో ఉన్న రూమ్ కి వెళ్ళారు. అప్పటికే బాధితురాలు మత్తులో ఉండటంతో స్పృహ వచ్చిన వెంటనే చిన్ననాటి స్నేహితుడు గౌతమ్ రెడ్డి తో పాటు మరో వ్యక్తి రూమ్ లో ఉండగా బాధితురాలు కేకలు వేసింది. దీనితో హోటల్ సిబ్బంది రూమ్ కు వెళ్లడంతో రూమ్ లో ఉన్న ఇద్దరు పరారయ్యారు. బాధితురాలు రక్తం మడుగులో ఉండడంతో వారు ఇచ్చిన ఐడి ప్రూఫ్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు హోటల్ సిబ్బంది. బాధితురాలిని స్థానికంగా ఉన్న హాస్పిటల్కి తరలించి వైద్యం అందిస్తున్నారు పోలీసులకు సమాచారం అందించడతో వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు, గౌతమ్ రెడ్డి మరియు అతని స్నేహితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. వనస్థలి పురం ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ నిన్న రాత్రి అమ్మాయి కి సాఫ్ట్వేర్ జాబ్ వచ్చిందని సందర్భంగా తన చిన్ననాటి మిత్రుడు గౌతంరెడ్డి ట్రీట్ ఇవ్వమని కోరగా ఓంకార్ నగర్ లో ఆన్న బొమ్మరిల్లు బార్ ఉ రెస్టారెస్ట్ లో ట్రీట్ ఏర్పాటు చేసుకున్నారు. తరువాత ఘటన జరిగింది

# ఎంసీహెచ్ కిట్ ఆగింది!

- గతేడాది అక్టోబర్ నుంచి నిలిచిన సరఫరా
- 2022 ఆగస్టు నుంచి అందని ప్రోత్సాహకం
- న్యూట్రిషన్ కిట్లది ఆదేదారి
- గర్భిణులు, బాలింతలకు తప్పని ఎదురుచూపులు

మల్హర్ రావు : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఎంసీహెచ్ కిట్ పంపిణీ నిలిచిపోయింది. దీంతోపాటు గర్భిణులు,బాలింతలకు ప్రోత్సాహకాలు కూడా బంద్ అయ్యాయి. గర్భిణులకు అందజేసే న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కూడా ఆగింది. దీంతో గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి గురించి వైద్యులు, అధికారులను అడిగితే సమాధానం దాటవేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు కిట్లను సర ఫరా చేస్తుందో, ప్రోత్సాహక నిధులు ఎప్పుడు విడుదల చేస్తుందోనని గర్భిణులు, బాలింతలు ఎదురుచూస్తున్నారు.

కిట్లో 20 రకాల వస్తువులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేసింది.కిట్లో 20 రకాల వస్తువులను తల్లికి బిడ్డకు అవసరమైన వాటిని ఉంచి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే సమయంలోనే అందజేసింది.ప్రభుత్వ వాహనంలో వారిని ఇళ్ల వద్దకు చేరవే సేవారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కిట్ పేరును ఎంసీహెచ్ కిట్టుగా మార్చింది. పేరు మార్చిన తర్వాత అప్పటికే ఉన్న కేసీఆర్ కిట్లపై ఎంసీహెచ్ కిట్టుగా రాసి స్టిక్కర్లను అతికించి బాలింతలకు అంజేశారు. కిట్లు సరఫరా కాకపోవడంతో గతేడాది అక్టోబర్ నుంచి పంపిణీ పూర్తిగా నిలిచిపోయింది. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 1200 మంది బాలింతలకు ఎంసీహెచ్ కిట్లు అందజేయాల్సి ఉంది. ఆస్పత్రుల్లో కిట్ల గురించి అడిగే బాలింతలకు సమాధానం చెప్పలేక వైద్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్లుగా నిలిచిన ప్రోత్సాహకం..

గర్భం దాల్చిన మహిళ మూడు నెలల నుంచి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేరు నమోదు చేసుకుని నెల నెలా పరీక్షలు నిర్వహించుకోవడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన వారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అమలు చేసింది.



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- బీజేపీపై పోరాటంలో కాంగ్రెస్ ముందుండాలి
- భువనగిరిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

వలిగొండ: కేంద్ర బడ్జెట్లో తెలంగాణను విస్మరించారని, పూర్తిగా అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బడ్జెట్ విష యంలో ప్రజలు బీజేపీని వ్యతిరేకించాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు అన్యాయం చేసిందని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక సాయిగణేష్ ఫంక్షన్హాల్లో మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని హాజరై మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. అయినా బీజేపీ ఎంపీలు నోరు మెదపలేదని, రాష్ట్ర ప్రజలకు వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిన బీజేపీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీయడంతో పాటు నిధుల కోసం ఒత్తిడి పెంచాలని సూచించారు. ప్రజావ్యతిరేక విధానాల్లో బీజేపీపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండాలన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన పోరాటాల్లో తాము సహకరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా పెరుగుతున్న మతతత్వ బీజేపీ ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాటాలు ఉధృతం చేయాలని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు చెబితే ఉపయోగం లేదని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన రేషన్కార్డులపై వెంటనే జీవో విడుదల చేయాలని కోరారు. పేద ప్రజలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూముల్లో వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ విధానాలను కాంగ్రెస్ కూడా అనుసరిస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిండుకుండలా శ్రీశైలం

- పది గేట్ల ద్వారా నీటి విడుదల
- సాగర్‌కు పరవళ్లు తొక్కుతున్న వరద

మహబూబ్‌నగర్:నారాయణపూర్, ఆల్మట్టి నుంచి భారీగా వరద వస్తుండటంతో జూరాలను దాటి శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు శ్రీశైలం ఏడు క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి సాగర్‌కు నీటిని వదిలారు. సోమవారం మూడు గేట్లను ఎత్తగా, మంగళవారం మరో నాలుగు గేట్లు తెరుచుకున్నాయి. వడివడిగా కృష్ణమ్మ సాగర్‌కు పరవళ్లు తొక్కుతోంది. గేట్లు ఎత్తడంతో సందర్శకుల తాకిడి పెరిగింది. పోలీసులు, నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడూ సమీక్షిస్తున్నారు. వాహనదారులను ప్రాజెక్టు సమీపానికి వెళ్లకుండా నివారిస్తున్నారు. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా కూడా నీరు దిగువకు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు 215 టీఎంసీలకు సమానంగా చెప్పొచ్చు. 2023లో శ్రీశైలం పూర్తిస్థాయిలో నిండలేదు. ఈ సారి భారీగా వరద వస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం 882.50అడుగులకు చేరుకున్నది. 201.58 టీఎంసీలు నిల్వ ఉన్నది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది.



# 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

- ఆర్బిట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి
- మొదటి విడత రైతులకూ నష్టపరిహారం పెంచివ్వాలి :తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి
- 'భారత్‌మాల' భూనిర్వాసితుల ర్యాలీ, ధర్నా

జోగులాంబ గద్వాల: భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జోగులాంబ గద్వాలలో స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జికె.ఈదన్న అధ్యక్షతన నిర్వహించిన నిర్వాసిత రైతుల సదస్సులో నంద్యాల పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. భూమికి బహిరంగ మార్కెట్లో ఉన్న ధరకు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి అభిప్రాయ సేకరణ మేరకే భూమి తీసుకోవాలని, కానీ రైతులను భయభ్రాంతులకు గురిచేసి భూమిని లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములతోపాటు బావులు, బోర్లు, పైపులైన్లు, చెట్లు కోల్పోయిన రైతులకు కూడా నష్టపరిహారం పెంచి ఇవ్వాలని చట్టం చెబుతున్నదని, కానీ ఇవేమీ పాటించకుండా రైతుల జీవనాధారమైన భూమిని లాక్కొని నిరాశ్రయులను చేస్తున్నారని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఆర్బిట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి రెండో విడత భూసేకరణ సందర్భంగా ఇచ్చిన అవార్డు ప్రకారం మొదటి విడత భూములు కోల్పోయిన రైతులకు కూడా నష్టపరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఆరు మండలాల పరిధిలోని 19 గ్రామాల్లో రైతుల నుంచి రెండు విడతలుగా దాదాపు 800 ఎకరాల భూమి సేకరించి.. వారికి తగిన నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిప్పడం సరికాదన్నారు. రైతుల పొలాలకు వెళ్లేందుకు భారత్ మాల రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జిలను కూడా చాలా తక్కువ ఎత్తులో నిర్మించారని, దీనివల్ల రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని, అందువల్ల ఎత్తు పెంచి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

కలెక్టర్ స్పందిస్తూ.. నష్టపరిహారం పెంచి ఇవ్వడం కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని, నెల లోపల రైతులందరికీ నష్టపరిహారం వస్తుందని తెలిపారు. సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. రైతులు కోల్పోయిన బావులు, బోర్లు, పైపులైన్లు, చెట్లకు అధికారుల నుంచి రిపోర్టులు తెప్పించుకొని పరిశీలిస్తామన్నారు. ఆ తర్వాత రైతుల ధర్నా వద్దకు సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ వచ్చి కలెక్టర్ తరపున హామీ ఇచ్చారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. నెలరోజుల లోపల సమస్యలు పరిష్కారం కానిచో మళ్లీ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.బాల్ రెడ్డి, కర్ణాటక ప్రాంత రైతు సంఘం రాయచూరు జిల్లా అధ్యక్షులు వీరన్న గౌడ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ, గట్టన్న, వివిధ మండలాల రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వైటీడీఏ అక్రమాలపై విచారణ జరపాలి

- కాంగ్రెస్ సభ్యులు బీర్ల ఐలయ్య

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాదగిరి గుట్ట టెంపుల్ డెవలంప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) అక్రమాలపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. వైటీడీఏ పేరిట భూములు సేకరించిన ప్రభుత్వం నిర్వాసితులను పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వం యాదగిరి గుట్టపై సత్రాలు లేకుండా చేసిందనీ, ఇప్పటికైనా గుట్ట కింది భాగంలో వెయ్యి గదులను నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనాది నుంచి భక్తులకు సేవలందిస్తున్న నాయి బ్రాహ్మణులను, రజకులను క్రమబద్ధీకరించాలని కోరారు. అర్చకులు, ఉద్యోగులను పర్మెటంట్ చేస్తామంటూ ఊదరగొట్టిన బీఆర్ఎస్ సర్కారు సగం మందిని పర్మెంట్ చేసి మిగతా వారిని విస్మరించిందన్నారు. భద్రాచలం, వేములవాడ దేవాలయాలను కేసీఆర్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఆలేరు నియోజకవర్గంలో తాగునీరు, సాగునీటి కొరత ఉందన్నారు. మిషన్ భగీరథ పైపులను నాటి సర్కారు పూర్తి చేయలేదని విమర్శించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంలో 16 కి.మీ పైపులైన్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. బస్వాపూర్‌కు నీళ్లు ఇవ్వకుండా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సూర్యాపేటకు తరలించారని విమర్శించారు.



# సెల్ ఫోన్ల రికవరీలో సిరిసిల్ల టాప్

కరీంనగర్: గత కొన్ని రోజుల నుండి పోగొట్టుకున్న, దొంగలించబడిన ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించారు సిరిసిల్ల పోలీసులు.. గత ఏడాది ఏప్రిల్ 20 నుండి జులై 28వ తేదీ వరకు జిల్లాలో 1,200 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి 1019 ఫోన్లు సంబంధిత బాధితులకు అప్పగించారు. సెల్ఫోన్ పోయిందంటే టెన్షన్ పడవద్దని.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని పోలీసులు నిరూపిస్తున్నారు.సిరిసిల్ల జిల్లాలో ఈ రోజు వరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1200 ఫోన్లు గుర్తించి 1019 ఫోన్లను సబంధిత బాధితులకు అందించారు. 84శాతం రికవరీ ఫోన్లతో రాష్టంలోనే మొదటి స్థానంలో జిల్లా నిలిచించింది. రికవరీ చేసిన సొత్తు విలువ సుమారుగా కోటి రూపాయలు. రాష్ట్రంలో కమిషనరేట్స్ కాకుండా మిగితా మిగిలిన జిల్లాలతో పోల్చుకుంటే సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా 1000 పైగా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం విశేషం. మీ బంధువులు, స్నేహితుల్లో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగినా.. ఎక్కడైనా పోగొట్టుకున్నా.. వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని బాధితులకు జిల్లా ఎస్పీ సూచించారు.కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి లిలిలి.ఇవతితీ.ణనీల.తిని అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏ రోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి ఇదంతా పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు న్నారుసీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ 84% రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన ఐటీ కోర్ జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులను అందజేశారు. పోయిన ఫోను ఇక దొరకదు అనుకున్నామని.. పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి తమ ఫోన్ రికవరీ చేసి అందించినందుకు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. సెల్ ఫోన్ పోయిందా...సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయండి సెల్ ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడవద్దు. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. కేంద్ర టెలికాం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సెల్ ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి వెబ్ సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింక్ పై క్లిక్ చేసి, సెల్ ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది....రాష్ట్రం, జిల్లా, పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదుచేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చ న్నారు. ఐటీ కోర్ సిబ్బందికి అభినందనలు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ 84 శాతం రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను నగదు రివార్డులను అందజేశారు. పోయిన ఫోన్ దొరకదు అనుకున్న తరుణంలో పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పకూలిన వ్యక్తిని ఆదుకున్న ట్రాఫిక్ పోలీసులు

మేడ్చల్: ఉప్పల్ చిలుకానగర్ బస్టాప్ దగ్గర ఒక ప్రయాణికునికి సడన్ గా శ్వాస సమస్య రావడంతో అక్కడినే ఉన్న ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ ఎచ్ ఓ లక్ష్మిమాధవి, ఇన్స్పెక్టర్ సూర్య నాయక్ స్పందించి, సిబ్బందితో అట్టి వ్యక్తిని పోలీస్ వెహికిల్ లో హాస్పిటల్ కు తరలించారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీసు అధికారులు సీఆర్ఎంపి సహాయంతో చిలకానగర్ లో గుంతలను పూడ్చే సమయంలో ఐటీసీ లిమిటెడ్ ఉద్యోగి బీపేష్ గజ్లే అనే వ్యక్తి తన భార్య ఆర్తితో కలిసి మేడిపల్లి నివాసానికి వెళు తున్నాడు. చిల్కానగర్ బస్ స్టాప్ వద్ద, ఆ వ్యక్తి కుప్పకూలిపోయాడు. ఇన్స్పెక్టర్స్ లక్ష్మి మాధవి, సూర్య నాయక్ లు వెంటనే స్పందించి అట్టి వ్యక్తిని పోలీస్ వెహికిల్ లో హాస్పిటల్ కు చికిత్స కోసము పంపించారు. వైద్యులు పరీక్షించి ప్రాణాపాయం లేదని చెప్పారు.అత్యవసర పరిస్థితిలో మానవత్వం చాటి స్పందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ లక్ష్మి మాధవి, సూర్య నాయక్ లను స్థానికులు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు...

## ఎల్లంపల్లి నుంచి మధ్య మానేరు నీటి ఎత్తిపోత..

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద తగ్గినా గోదావరి జలాల తరలింపు ప్రక్రి య నిరంతరం కొనసాగుతోంది. ఎగువనున్న రిజర్వాయర్లను నింపే లక్ష్యంతో ఈ నెల మొదలైన ఎత్తిపోతలు నిరాటంకంగా సాగుతున్నాయి. తొలుత 4 మోటార్లతో 12,600 క్యూసెక్కులను తరలించిన అధికారులు.. ఆ తర్వాత 5 మోటార్లతో 15,750 క్యూసెక్కులను ఎగువకు పంపిస్తున్నారు. ఎల్లంపల్లి జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి సమీపించడంతో పాటు.. 8వేల క్యూసెక్కులకు ఇన్‌ఫ్లో తగ్గినప్పటికీ నంది పంపుహౌస్‌లో 5వ పంపును ఆన్ చేశారు. 15,750 క్యూసెక్కుల జలాలు నంది మేడారం రిజర్వాయర్‌లోకి చేరుతున్నాయి. నంది రిజర్వాయరు నుంచి 15,750 క్యూసెక్కులను గాయత్రి పంపుహౌస్‌కు సొరంగాల ద్వారా వదులుతున్నారు. రామడుగులోని గాయత్రి పంపుహౌస్‌లోనూ 5 మోటార్ల ద్వారా వరద కాలువలోకి ఎత్తిపోస్తున్నారు. దీంతో మధ్యమానేరు జలాశయానికి 15,700 క్యూసెక్కుల ప్రవాహం చేరుతోంది. మధ్యమానేరు జలాశయం పూర్తి స్థాయి 27.54 టీఎంసీల సామర్థ్యానికి 8.50 టీఎంసీలకు చేరింది. ఎల్లంపల్లి జలాశయానికి ఎగువన కడెం జలాశయం నుంచి వదిలిన 3600 క్యూసెక్కులతో.. గోదావరి పరివాహక ప్రాంతాల నుంచి 4800 క్యూసెక్కులు కలుపుకొని 8 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 148 మీటర్లకుగాను 147.15 మీటర్లకు చేరింది. 20.175 టీఎంసీలకు గాను 17.81 టీఎంసీల జలాలు నిల్వ ఉన్నాయి.

# రవీంద్రభారతికి దీటుగా కాళోజీ కళాక్షేత్రం

వరంగల్: సాంస్కృతిక ప్రదర్శనలకు నిలయమైన హైదరాబాద్ రవీంద్రభారతిని మించేలా ఓరుగల్లులో కళాక్షేత్రం రెడీ అవుతోంది. తెలంగాణ ఏర్పడిన కొత్తలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరున కళాక్షేత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, దాదాపు పదేళ్ల నుంచి పనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి.కాళోజీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా గత పాలకులు కళాక్షేత్రాన్ని సందర్శించడం, ఆ తరువాత పనులు పూర్తి చేస్తామంటూ హామీలు ఇవ్వడం తప్ప.. పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఓరుగల్లు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం జనాల్లో మెప్పు సాధించేలా కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు వచ్చే సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళాక్షేత్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పనులన్నీ ఆగస్టు 15 వరకే పూర్తి చేయాలని డెడ్ లైన్ పెట్టింది. దీంతో అధికారులు ఓరుగల్లు రవీంద్ర భారతి కాళోజీ కళాక్షేత్రం పనులను స్పీడప్ చేస్తున్నారు.కళలకు పుట్టినిల్లుగా చెప్పుకునే ఓరుగల్లు జిల్లాలో కళాకారుల ప్రదర్శనలకు సరైన వేదిక లేకుండా పోయింది. దీంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 సెప్టెంబర్ 9న ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా హనుమకొండలో ఆయన పేరున కళాక్షేత్రం నిర్మించేందుకు గత సర్కారు అడుగులు వేసింది. ఈ మేరకు 2014 సెప్టెంబర్ 9న అప్పటి సీఎం కేసీఆర్ హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్ లో శంకుస్థాపన చేశారు.నాలుగున్నర ఎకరాల విస్తీర్ణం కలిగిన ఆ స్థలంలో 12,990 చదరపు మీటర్ల వైశాల్యంలో రవీంద్రభారతిని తలదన్నేలా కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని, ఈ పనులన్నీ ఏడాదిలోగానే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కళలు, సాంస్కృతిక కళా ప్రదర్శలనకే కాకుండా వివాహాలు, ఇతర కార్యక్రమాలు, సమావేశాలకు కూడా ఉపయోగపడేలా, సుమారు రెండు వేల మంది కూర్చునేలా ఆడిటోరియం నిర్మించాలని ఆదేశించారు.ఈ మేరకు మొత్తం నిర్మాణానికి రూ.50 కోట్ల వరకు ఖర్చవుతాయని అంచనా వేయగా, అప్పటి సీఎం ఆదేశాలతో కాళోజీ కళాక్షేత్రానికి పునాదులు పడ్డాయిహైదరాబాద్లోని రవీంద్రభారతి కంటే మిన్నగా ఉండేలా కాళోజీ కళాక్షేత్రానికి ప్లాన్ రెడీ చేశారు. జీ ప్లస్ ఫోర్ మోడల్ బిల్డింగ్ పనులు చేపట్టి, పనులను మూడు దశల్లో పూర్తి చేసేందుకు నిర్ణయించారు. అందులో మొదటి దశలో భాగంగా బిల్డింగ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మాణ పనులు, రెండో దశలో ఇంటీరియర్, ఎలక్ట్రికల్ పనులు, మూడో దశలో ల్యాండ్ స్కేపింగ్, పాథ్ వే, పార్కింగ్ తదితర పనులు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.అంతేగాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో 2 వేల మందికి సరిపడా ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ, రిహార్సల్స్ రూం, ఫస్ట్ ఫ్లోర్ లో ప్రీ ఫంక్షన్స్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, రెండో అంతస్తులో లైబ్రరీ, ఆఫీస్, మూడు, నాలుగో అంతస్తులో ఫంక్షన్స్ హాల్స్, బాల్కనీ, టెర్రాస్, క్యాట్వాక్ లాబీ తదితర ఫెసిలిటీస్ ఉండేలా అద్భుత ప్లాన్ తో పనులు మొదలుపెట్టారు.కళాక్షేత్రం నిర్మాణానికి మొదట రూ.50 కోట్లు మంజూరు చేయగా, హైదరాబాద్ కు చెందిన మెస్సర్స్ సిర్కో అనే సంస్థ టెండర్ దక్కించుకుంది. ఆ తర్వాత వరంగల్ కు చెందిన లోకల్ కాంట్రాక్టర్లకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి పనులు అప్పగించింది. ఈ మేరకు పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఆగుతూ.. సాగుతూ వచ్చాయి. దీంతో నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ టేకాఫ్ చేసింది. కానీ నిర్మాణ పనుల్లో క్వాలిటీ పాటించకపోవడంతో రెండేళ్ల కిందట కొన్నిచోట్ల పిల్లర్లు కుంగిపోయి, బిల్డింగ్ రూఫ్ కూడా దెబ్బతింది.దీంతో అప్పట్లో కుడా వీసీగా పని చేసిన ప్రావీణ్య దృష్టికి వెళ్లడంతో ఆమె ఆదేశాల మేరకు వరంగల్ ఎన్ఐటీ ఇంజినీరింగ్ సిబ్బంది కళాక్షేత్రాన్ని పరిశీలించి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని రిపోర్ట్ ఇచ్చారు. కళాక్షేత్రంలో పిల్లర్లు బలంగా ఉండాలంటే రెట్రో ఫిట్టింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. దీంతో రూ.50 కోట్ల బడ్జెట్ ను రూ.70 కోట్లకు పెంచాల్సి వచ్చింది. ఆ తరువాత డిజైన్లలో మార్పులు, చేర్పుల కోసం మరో రూ.5 కోట్లు కూడా పెంచారు. టార్గెట్ల మీద టార్గెట్లు పెట్టి పనులు చేయించారు. కానీ కాళోజీ కళాక్షేత్రం పనులను మాత్రం పూర్తి చేయించలేకపోయారు.ప్రభుత్వం కాళోజీ నారాయణరావు పేరున చేపట్టిన కళాక్షేత్రాన్ని పెద్దగా పట్టించుకోలేదంటూ కాంగ్రెస్ సర్కారు ముందుగా ఆ పనులపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు ఆగస్టు 15లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో అధికారులు పనులు స్పీడప్ చేస్తున్నారు. అనుకున్న సమయంలోగా పనులు పూర్తి చేసి, సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళాక్షేత్రాన్ని ఓపెనింగ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఇతర నేతలు భావిస్తున్నారు.కాగా కాళోజీ జయంతి రోజున సీఎం రేవంత్ రెడ్డిని ఓరుగల్లుకు తీసుకొచ్చి ఆయన చేతుల మీదుగానే కళాక్షేత్రాన్ని ఓపెనింగ్ చేయించేందుకు ఇక్కడ ప్రజాప్రతినిధులు సన్నద్ధమవుతున్నారు. మరి డెడ్ లైన్ లోగా పనులు పూర్తి చేయించి, అనుకున్న సమయంలో ఓపెనింగ్ చేయించడంలో కాంగ్రెస్ నేతలు ఏమేరకు సక్సెస్ అవుతారో చూడాలి.

## జార్ఖండ్‌లో పట్టాలు తప్పిన హౌరా మెయిల్

రాంచీ: నెల రోజుల క్రితం కంచన్ జంగా ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరిగిన ఘటన ఇంకా మరచిపోక ముందే మళ్ళీ రైలు ప్రమాదం చోటు చేసుకుంది. హౌరా నుంచి ముంబై వెళ్తున్న హౌరా మెయిల్ జార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్‌లో పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో మొత్తం 18 బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో రైలులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో 18 మంది చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కొందరు మృతి చెంది ఉండవచ్చని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే రైల్వే సిబ్బంది, స్థానిక పోలీసులు ఇంకా మరణాలను ధృవీకరించలేదు. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో రాజ్‌ఖర్‌స్వాన్, బడాబాంబో మధ్య ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో హౌరా మెయిల్ పశ్చిమ బెంగాల్‌లోని హౌరా నుంచి సీఎస్ఎంటీ ముంబైకి వెళ్తోంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ రైలు రాజ్‌ఖర్స్వాన్ నుంచి బడాబాంబో వైపు వెళ్తున్న సమయంలో జార్ఖండ్‌లో రైలు ప్రమాదం జరిగింది. చక్రధర్‌పూర్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు మరో ట్రాక్‌పైకి గూడ్స్ రైలు బోగీలు ఒరిగిపోయాయి. ఇంతలో వెనుక నుంచి అదే లైన్ లోకి వచ్చిన హౌరా-ముంబై మెయిల్ బోగీలను ఢీకొంది. ప్రమాదంలో మొత్తం బోగీలు పట్టాలు తప్పాయి. అయితే హౌరా మెయిల్ డ్రైవర్ ఈ ప్రమాదాన్ని సకాలంలో గ్రహించాడు.. తెలివిగా వ్యవహరించి హోరా ముంబై రైలుకి జరగాల్సిన ఘోర ప్రమాదాన్ని నివారించినట్లు తెలుస్తోంది. డ్రైవర్ తెలివి కారణంగానే ప్రయాణీకులెవరూ మరణించలేదని తెలుస్తోంది.

# ఆర్టీసీకి మరో 1325 బస్సులు....

హైదరాబాద్: తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థకు పెరుగుతున్న ప్రయాణికుల తాకిడి నేపథ్యంలో మరిన్ని బస్సు సర్వీసులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత కొన్నాళ్లుగా ప్రభుత్వ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం తరువాత కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు ప్రయాణాలు సాగించడం, అదే సమయంలో పురుషులు, విద్యార్థులు, ఇతరులు సాగించే ప్రయాణాలకు అనుగుణంగా బస్సులు సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో బస్సుల్లో పెరిగిన రద్దీను తట్టుకునేందుకు అనుగుణంగా టీజీఎస్ఆర్టిసి కొత్త బస్ సర్వీసులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.కొత్త బస్సులు కావాలన్న టీజీఎస్ఆర్టీసీ అభ్యర్థన మేరకు జూన్ నాటికి 1325 కొత్త బస్సులను దశలవారీగా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే వీటిలో ఇప్పటి వరకు ఆర్టీసీకి చేరిన బస్సుల సంఖ్య అతి స్వల్పం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మరోసారి టీజీఎస్ఆర్టిసి నూతన బస్ సర్వీసులు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తి మేరకు కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం నూతన బస్సు సర్వీసులను అందించేందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని అందించాలని కోరిన 1325 బస్సుల్లో 712 పల్లె వెలుగులు, 400 ఎక్స్ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి, రాజధాని బస్సులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో ఇప్పటికే కొన్ని బస్సులు అందుబాటులోకి రాగా, మిగిలిన బస్సులు కొద్ది రోజుల్లోనే టీజీఎస్ఆర్టీసీ చేతికి అందం ఉన్నట్లు చెబుతున్నారు. వీటిలో కొన్ని బస్సులను మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకానికి వినియోగించనున్నారు. గత కొద్ది నెలలుగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టీజీఎస్ఆర్టిసి అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణాలు సాగిస్తున్నారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండడం ప్రయాణికులు సంఖ్య అధికంగా ఉండడంతో చాలామంది ప్రమాదకర స్థాయిలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ తరహా ప్రయాణాలు ప్రమాదకరంగా పరిణమించే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటికి చెక్ చెప్పేందుకు అధికారులు సిద్ధపడుతున్నారు.నూతన ఆర్టీసీ బస్సులను అందించాల్సిందిగా ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగర పరిధిలోనే కాకుండా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో బస్సులు కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల ఏళ్ల తరబడి వినియోగిస్తున్న బస్సులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటిని పక్కన పెట్టి కొత్త బస్సులను తీసుకువచ్చే ప్రతిపాదనను ఇప్పటికే టీజీఎస్ఆర్టిసి అధికారులు పెట్టారు. ఈ ప్రతిపాదనలను అధికారులు ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో ప్రజా రవాణాలో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని అనేక జిల్లాల్లో ప్రజల రవాణాకు కీలకంగా వ్యవహరిస్తున్న పల్లె వెలుగు బస్సులు కూడా కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల డొక్కు బస్సులతోనే ప్రజలకు సేవలను అందించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఇబ్బందులను కూడా టీజీఎస్ఆర్టిసి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన బస్సులను కొద్ది రోజుల్లోనే కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది. తద్వారా తమ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకానికి మరిన్ని బస్సులను కేటాయించడంతో పాటు పల్లె వెలుగు, ఇతర సేవలకు సంబంధించిన బస్సులను భారీగా టీజీఎస్ఆర్టిసికి ప్రభుత్వం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అన్ని అనుకూలిస్తే ఆగస్టులోనే ఈ బస్సులు ప్రజలకు సేవలు అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే రాష్ట్రంలోని ప్రజా రవాణాను వినియోగించే ప్రజలకు ఎంతగానో మేలు చేకూరనుంది. వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగించే ప్రయాణాలకు చెక్ చెప్పేందుకు ఆస్కారం ఏర్పడుతుందని పలువురు చెబుతున్నారు. చూడాలి మరి ప్రభుత్వం ఎన్ని రోజుల్లోగా ఈ నూతన బస్ సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తుందో. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త బస్సులను కొన్నింటిని టీజీఎస్ఆర్టిసి కి అందించింది. కొద్దిరోజుల కిందట 100 బస్సులను ప్రారంభించిన ప్రభుత్వం.. ఈ ఏడాది మార్చిలో 16 ఏసి స్లీపర్ కోచ్ బస్సులను ప్రవేశపెట్టింది. వీటితోపాటు మారుపోని బస్సులను కూడా అధికారులు టీజీఎస్ఆర్టిసికి అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

## అమ్మాయికి జాబు వచ్చిందని ట్రీట్ అడిగాడు.

### తరువాత అత్యాచారానికి ఒడిగట్టాడు

### చిన్ననాటి స్నేహితుడి ఘాతుకం

రంగారెడ్డి: వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలో సాఫ్ట్వేర్ యువతిపై అత్యాచారం జరిగింది. హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీకి చెందిన చిన్ననాటి స్నేహితుడు గౌతంరెడ్డి మరియు మరో వ్యక్తి అత్యాచారం కి పాల్పడ్డారు. సాయంత్రం బాధితురాలు, గౌతమ్ రెడ్డి ఓంకార్ నగర్ లో ఉన్న బొమ్మరిల్లు గ్రాండ్ రెస్టారెంట్ కి వచ్చారు, అక్కడే అనంతరం బార్ లో ఇద్దరు మద్యం సేవించి హోటల్లో ఉన్న రూమ్ కి వెళ్ళారు. అప్పటికే బాధితురాలు మత్తులో ఉండటంతో స్పృహ వచ్చిన వెంటనే చిన్ననాటి స్నేహితుడు గౌతమ్ రెడ్డి తో పాటు మరో వ్యక్తి రూమ్ లో ఉండగా బాధితురాలు కేకలు వేసింది. దీనితో హోటల్ సిబ్బంది రూమ్ కు వెళ్లడంతో రూమ్ లో ఉన్న ఇద్దరు పరారయ్యారు. బాధితురాలు రక్తం మడుగులో ఉండడంతో వారు ఇచ్చిన ఐడి ప్రూఫ్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు హోటల్ సిబ్బంది. బాధితురాలిని స్థానికంగా ఉన్న హాస్పిటల్‌కి తరలించి వైద్యం అందిస్తున్నారు పోలీసులకు సమాచారం అందించడతో వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు, గౌతమ్ రెడ్డి మరియు అతని స్నేహితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. వనస్థలి పురం ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ నిన్న రాత్రి అమ్మాయి కి సాఫ్ట్వేర్ జాబ్ వచ్చిందని సందర్భంగా తన చిన్ననాటి మిత్రుడు గౌతంరెడ్డి ట్రీట్ ఇవ్వమని కోరగా ఓంకార్ నగర్ లో ఆన్న బొమ్మరిల్లు బార్ & రెస్టారెస్ట్ లో ట్రీట్ ఏర్పాటు చేసుకున్నారు. తరువాత ఘటన జరిగింది

# శ్రీశైలానికి తగ్గిన వరద.. 8 గేట్ల ద్వారా నీటి విడుదల

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం 8 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 2,91,003 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం 8 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,22,768 క్యూసెక్కులు, శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 60,232 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నీటమట్టం బుధవారం మధ్యాహ్నం సమయానికి 884.50 అడుగులు, నీటి నిల్వ 212.9198 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం నుంచి విడుదల అవుతున్న నీటి ప్రవాహాలను సందర్శకులు, యాత్రికులు తిలకించి తమ చరవాణిల ద్వారా చిత్రీకరిస్తున్నారు. దీంతో జలాశయం రహదారులు వాహనాలతో రద్దీగా మారాయి.



శ్రీశైలం జలాశయం నుంచి వరద ప్రవాహం వస్తుండడంతో నాగార్జున సాగర్ జలకళను సంతరించుకుంది. ఎగువన శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీంతో సాగర్ డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నాగార్జున సాగర్‌కు లక్షా 70వేలకు పైగా క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 524.4 అడుగులకు చేరింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 157.42 టీఎంసీలకు చేరింది. నాగార్జున సాగర్ డ్యాం నుంచి 6వేల 732 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు.

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్

హైదరాబాద్: తెలంగాణలోని ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల రైల్వే తీపి కబురు చెప్పింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. ఎప్పుడో నిజాం కాలంలో ఏర్పాటైన జహీరాబాద్ వయా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గం సెకండ్ లైన్ మంజూరు చేస్తూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని ట్రైన్ ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కొత్త ట్రైన్ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ మార్గం డబ్లింగ్ పనులతో పాటు తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్ వరకు మరో కొత్త ట్రైన్ లైన్ ఏర్పాటుకు ఇటీవల సర్వే పనులు పూర్తయ్యాయి. ఈ మార్గాల్లో ట్రైన్ ప్రయాణికులతో పాటు సరకు రవాణా కోసం తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్‌ను కలుతూ ఈ మార్గాన్ని నిర్మిస్తున్నారు. రూ. 1,350 కోట్ల నిధులతో 75 కి.మీ. పొడవునా ఈ కొత్త రైలు మార్గాన్ని నిర్మించనున్నారు. దీంతో తెలంగాణలోని జహీరాబాద్, బంట్వారం, పెద్దేముల్ మండలాల మీదుగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని కుంచవరం తాలుకా ప్రాంతం వరకు ట్రైన్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన జహీరాబాద్ సిటీకి మరో ట్రైన్ మార్గం కూడా అనుసంధానం కానుంది. జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్-మల్‌చెల్మ గ్రామాలు, కోహీర్ మండలంలోని గొడిగార్‌పల్లి-బడంపేట్ గ్రామాలు, కర్ణాటకలోని కుంచవరం, వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలోని పెద్దేముల్, బొప్పనారం మండలంలోని ఇందూరు, తట్టేపల్లి, గొట్లపల్లి, తాండూరు మండలం కరణ్‌కోట్, మల్కాపూర్, చెల్కటూర్ గ్రామాల్లో కొత్త సేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఇక జహీరాబాద్ మీదుగా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గాన్ని రెండో లైన్‌గా మార్చితే తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య ప్రయాణాలు సాగించేవారికి ప్రయోజనం చేకూరనుంది. ఈ మార్గంలో మొత్తం 270 కి.మీ. పొడవున రెండో లైన్ ఏర్పాటు పూర్తయితే రైళ్ల సంఖ్య కూడా పెరగనుంది. ఈ మార్గంలో 20 స్టేషన్ల మీదుగా అదనపు దూర ప్రాంతాలకు వెళ్లే ట్రైన్లు పరుగులు తీయనున్నాయి. పాత మార్గం కావడంతో భూసేకరణ పెద్దగా అవసరం ఉండకపోవచ్చు. దీంతో త్వరలోనే రెండో లైన్ నిర్మాణ పనులు పట్టాలెక్కనున్నట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారుఈ ట్రైన్ మార్గం నిర్మాణం కోసం ఇప్పటికే ప్రైవేటు ఏజెన్సీ సర్వే పూర్తి చేసింది. ఆ సంస్థ తమ నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు సమర్పించింది. కొత్త ట్రైన్ మార్గంలో గేట్లు అవసరం లేకుండా ఆర్వోబీలు నిర్మించనున్నారు. అండర్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికులను నిర్దేశించిన గమ్యాలకు చేర్చేలా నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ట్రైన్ మార్గాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు చేపడితే రెండు మార్గాలకు మహర్దశ పట్టనుంది.

# నీట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

న్యూఢిల్లీ: శంలో మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నీట్ యూజీ కౌన్సెలింగ్‌కు రంగం సిద్ధమైంది. కౌన్సెలింగ్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు మొదటివారంలో ప్రారంభంకానుంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ కమిషన్ ఆధ్వర్యంలోని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ జులై 29న ఒక ప్రకటనలో తెలిపింది. తాజా సమాచారం కోసం ఎంసీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది. ఆలిండియా కోటా 15 శాతం సీట్లతోపాటు సెంట్రల్ యూనివర్సిటీలు, ఎయిమ్స్, జిప్‌మెర్‌లోని ఎంబీబీఎస్ సీట్ల భర్తీ ప్రక్రియను ఎంసీసీ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 710 వైద్య కళాశాలల్లోని సుమారు 1.10 లక్షల ఎంబీబీఎస్ సీట్ల ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ చేపట్టనున్నట్టు చెప్పారు. అలాగే 21,000 బీడీఎస్ సీట్లతోపాటు ఆయుష్, నర్సింగ్ సీట్లను భర్తీచేయనున్నారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఈ సారి నీట్ యూజీ పరీక్ష వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గత శుక్రవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తుది ఫలితాలను ప్రకటించింది. తాజాగా కౌన్సెలింగ్ షెడ్యూలును ప్రకటించింది.

- నీట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఆలిండియా కోటా సీట్ల భర్తీకి తొలిదశ కౌన్సెలింగ్ కోసం ఆగస్టు 14 నుంచి 21 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 23న సీట్ల ఎంపిక ఫలితాలను వెల్లడిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 24 నుంచి 29లోపు సంబంధిత కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది.
- రెండోదశ సీట్ల భర్తీకి సెప్టెంబరు 5న రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుంది. సెప్టెంబరు 13న సీట్లకు ఎంపికైన వారి ఫలితాలను వెల్లడిస్తారు. సీట్లు పొందినవారు సెప్టెంబరు 14 నుంచి 20లోపు కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది.
- మూడో రౌండ్ కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబరు 16 నుంచి 20 వరకు కొనసాగనుంది. అక్టోబరు 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందినవారు అక్టోబరు 24 నుంచి 30లోపు సంబంధిత కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

అర్హులెవరు..?

నీట్ యూజీ 2024 ప్రవేశ పరీక్షలో 50 శాతం మార్కులు పొందిన అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరవడానికి అర్హులు. అయితే రిజర్వ్‌డ్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు ఉత్తీర్ణత శాతంలో సడలింపు పొందుతారు. దివ్యాంగులకు 40 శాతం మార్కులు, అన్ రిజర్వ్‌డ్ కేటగిరీ దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉండాలి. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఓఅఅ) 15 శాతం ఆల్ ఇండియా కోటా సీట్లు డీమ్డ్ యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్శిటీలు, ఇూఎఅ, ంఈఓఅ, ఃఊఇ, ంఓఇ సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

కౌన్సెలింగ్‌కు కాళోజీ వర్సిటీ ఏర్పాట్లు..

మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ ప్రకటనతో కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రస్థాయి ర్యాంకుల ఆధారంగా.. కౌన్సెలింగ్ తేదీలను వర్సిటీ ఖరారు చేయనుంది.

ఈమేరకు రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టనుంది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం విద్యార్థులకు సీట్లను కేటాయించనున్నారు. తెలంగాణలో మొత్తం 26 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 30 ప్రైవేటు వైద్య కళాశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 8,490 సీట్లు ఉన్నాయి. వీటిలో 26 ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని ఎంబీబీఎస్ సీట్లలో 15 శాతం జాతీయ కోటాలో భర్తీ చేయనున్నారు. మిగిలిన సీట్లను రాష్ట్ర విద్యార్థులతో భర్తీచేస్తారు. రాష్ట్రంలో కొత్తగా మరో 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రతిపాదనలు ఎన్ఎంసీ అనుమతికి పరిశీలనలో ఉన్నాయి. అనుమతి వస్తే.. సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది.

# పెరగనున్న చెప్పుల ధరలు

హైదరాబాద్: నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దీంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుందని చెప్పవచ్చు. ఇప్పుడు మరో భారం పడనుంది. ఫూట్‌వేర్ సంబంధించి కొత్త నాణ్యతా ప్రమాణాలు తీసుకొస్తోంది కేంద్రం. దీంతో చెప్పులు, షూల ధరలు భారీగా పెరగనున్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. ఆగస్టు 1 నుంచి కొత్త నాణ్యతా ప్రమాణాలు అమలులోకి రానున్నాయి. అంటే అప్పటి నుంచి తయారయ్యే షూ, స్లిప్పర్లు, సాండిల్స్ కొత్త ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ స్పష్టం చేసింది. కొత్త నాణ్యతా నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం.. చెప్పులు, షూ తయారు చేసే వారు ఐఎస్ 6721, ఐఎస్ 10702 నిబంధనలు కచ్చితంగా పాటించాలని బీఐఎస్ స్పష్టం చేసింది. చెప్పులు, షూ తయారీలో ఉపయోగించే రెగ్జిన్, ఇన్‌సోల్ వంటి ముడి పదార్థాలకు రసాయన పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి. అలాగే చెప్పులు, షూల బయటి భాగాలకు వినియోగించే మెటీరియల్ చిరగకుండా, ఎక్కువ కాలం మన్నికగా ఉండేలా చూసుకోవాలి. అలాగే టెస్టింగ్ లో ఆ మెటీరియల్ పాస్ అవ్వాల్సి ఉంటుంది. అంటే ఇకపై ఇష్టారీతిలో నాణ్యతలేని చెప్పులు, షూ తయారు చేయడం కుదరదు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, ఎక్కువ కాలం మన్నికయ్యే చెప్పులు, షూ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఈ కొత్త రూల్స్ తీసుకొస్తున్నట్లు బీఐఎస్ వర్గాలు తెలిపాయి. అయితే, కొత్త ప్రమాణాల ప్రకారం చెప్పుల తయారీ ఖర్చులు పెరగనున్నాయి. ఆ భారాన్ని తగ్గించుకునేందుకు కంపెనీలు ధరలు పెంచవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే, రూ. 50 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న కంపనీలకు ఈ కొత్త నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చింది కేంద్రం. పాత స్టాక్‌కి సైతం ఈ రూల్స్ వర్తించవని, ఆగస్టు 1 తర్వాత తయారయ్యే వాటికే ఈ కొత్త రూల్స్ వర్తిస్తాయని తెలిపింది.

అయితే, విక్రయదారులు తమ వద్ద ఉన్న పాత స్టాక్ వివరాలను బీఐఎస్ వెబ్‌సైట్లో పొందుపరచాల్సి ఉంటుంది. నాణ్యమైన వస్తువులు పొందడం కొనుగోలుదారుడి హక్కు అని బీఐఎస్ చెబుతోంది. వివిధ వస్తువులు, ఉత్పత్తులు, పరికరాలు బీఐఎస్ నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉండాలి. దేశ దాదాపు 344 వస్తువులకు బీఐఎస్ నాణ్యత గుర్తు కచ్చితంగా ఉండాలి. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఫోన్లు సహా వివిధ ఎలక్ట్రానిక్ వస్తువులకు బీఐఎస్ సింబల్ కచ్చితంగా ఉండాలి. సుమారు 20 వేల ప్రమాణాలను బీఐఎస్ ధ్రువీకరించి అందుబాటులోకి తీసుకొచ్చింది.

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి

రంగారెడ్డి: పంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో ఆశావాహులలో జోష్ పెరిగింది. సర్పంచుల పదవీకాలం పూర్తై ఆరు నెలలు అవుతుండగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పదవీకాలం ఈనెల ఐదున ముగిసిన విషయం తెలిసిందే, పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్ణయిస్తామని ఆగస్టు మొదటి వారంలోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. దీంతో పల్లెల్లో ఎన్నికల సందడి ఏర్పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావహులు ఇప్పటికే ప్రజలను, ఆయా గ్రామాలలో మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. చిన్న శంకరంపేట మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి గతంలో ఉన్న రిజర్వేషన్ మారుతి ఎవరు? మారకపోతే ఎవరు? పోటీచేయాలని దీనిపై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒక్కొక్క పార్టీ నుండి ముగ్గురు లేదా నలుగురు ఆశావహులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీలో గెలవాలని చూస్తోంది అనే సమాచారం. అలాగే మెదక్ ఎంపీ పార్లమెంటు స్థానాన్ని బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు గెలవడంతో బీజేపీ పార్టీకి చెందిన యువత కూడా ఈ పంచాయతీ ఎన్నికల్లో నిలబడి గెలవాలని రెండు మూడు రోజుల క్రితం మండలం లో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి చర్చించినట్లు తెలిసింది. తాజా, మాజీలు కొత్త వ్యక్తులు సర్పంచ్ కొరకు పోటీ చేసేందుకు నిమగ్నమై ఉన్నారు. స్థానిక సంస్థలు ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది ముఖ్యంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచడం కోసం బీసీ జన గణన చేస్తామని ప్రకటించింది ప్రస్తుతం రిజర్వేషన్లు పరిశీలిస్తే పదిహేను శాతం ఎస్సీలకు ఆరు శాతం ఎస్టీలకు 24 శాతం బీసీ రిజర్వేషన్లను ఇప్పటికే అమలై ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి. ఈ క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆ పంచాయతీలకు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయి. ఆరు నెలల నుంచి పంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీలకు కావలసిన నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామపంచాయతీలో ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలకు కావలసిన నిధులు రాకపోవడంతో పాలన కుంటుపడుతుంది. సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు ఆగస్టు మొదటి వారం లోపు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, అదికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో, గ్రామాలలోని పంచాయతీ ఎన్నికలు త్వరలో రానున్నట్లు తెలుసుకున్న ఆశావహులు గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొంది.

# చేరికలు ఆగినట్టేనా....?

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉండరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్ తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిందని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్‌లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతో జరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరో మాట లేకుండా ఖండించేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా చేరికలు కాంగ్రెస్ అనుకున్నంత జోరుగా సాగలేదు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఐదు నుంచి పది కోట్లకు కొంటున్నామని అంత కంటే ఎక్కువ ఖరీదు పెట్టడం లేదని .. చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి తాము పార్టీలో చేరితే.. తామేదో డబ్బులకు అమ్ముడుపోయామన్నట్లుగా ప్రచారం చేయడం ఏమిటని వారు అసంతృప్తికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో చేశారో కానీ.. వచ్చిన ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరి అమ్ముడుపోయామన్న పేరు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయే పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పటికప్పుడు భిన్నంగా ఉంటాయి. అలాంటి పార్టీలో చేరాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితిని కల్పిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. మొత్తంగా ఇప్పుడు స్థానిక ఎన్నికలపై ఆలోచన చేయాల్సిందే కానీ...ఇక చేరికల గురించి వద్దని కాంగ్రెస్ పెద్దలు కూడా ఓ నిర్ణయానికి వస్తున్నారు

# మావోయిస్టులకు ఉనికే లేదు: సీఐ నాగార్జున రావు

మల్హర్ రావు: మావోయిస్టులకు కాటారం డివిజన్ ప్రాంతంలో ఉనికే లేదని కాటారం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈవూరి నాగార్జున రావు అన్నారు. సోమవారం ఆయన ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడారు. మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఈనెల 28 నుంచి ఆగస్టు మూడో తారీకు వరకు మావోయిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు ఈ ప్రాంతంలో ఆనవాళ్లే లేవని, మావోయిస్టుల ఉనికే లేదని ఆయన విస్పష్టంగా ప్రకటించారు. మావోయిస్టు కార్యక్రమా లను ఎప్పటికప్పుడు పోలీసు యంత్రాంగం చెక్ పెడుతున్న నేపథ్యంలో మావోయిస్టులకు ఉనికి లేకుండా పోయిందన్నారు.

మావోయిస్టు అగ్ర నేతలు సైతం ఈ ప్రాంతం నుంచి ఆ పార్టీలో ఎవ్వరు కూడా ప్రస్తుతం పనిచేయడం లేదన్నారు. అయినప్పటికీ మావోయిజం సాహిత్యం పట్ల ఆకర్షితులుగా తయారు చేసేందుకు మావోయిస్టులకు అవకాశం లేకుండా యువతకు ఇతోదికంగా పోలీసు యంత్రాంగం సహాయ సహ కారాలు అందిస్తున్నదని వివరించారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లా, కాటారం పోలీస్ సర్కిల్ పరిధిలోని కాటారం, అడవి ముత్తారం, కొయ్యూరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీసు యంత్రాం గాన్ని అలర్ట్ చేశామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాటారం మండల కేంద్రంలో మహాదేవపూర్ రహదారిపై కాటారం




ఎస్సై మ్యాక అభినవ్ తో కలిసి సిఐ నాగార్జున రావు వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానితులు ఎవరైనా సంచరించినట్లయితే 100 నెంబర్ కు ప్రజలు డయల్ చేసి వివరాలు అందజేయాలని కోరారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్లకు వాహనాలు ఇచ్చి నడపడం చట్టరీత్యా నేరమనే విషయం పట్ల అవగాహన కల్పించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డెన్‌సెర్చ్ కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నట్లు వివరించారు.

# గుడుంబా పోయో... గంజాయి వచ్చే

హైదరాబాద్: ధూల్‌పేట్.. ఒకప్పుడు హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో గుడుంబా తయారీకి కేరాఫ్ అడ్రస్. కానీ.. ప్రభుత్వాలు, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో రూపొందించిన వ్యూహాలకు గుడుంబా తయారీ సమూలంగా తుడిచిపెట్టుకుపోయింది. అయితే.. గుడుంబాకు గుడ్ బై చెప్పిన కుటుంబాలు.. ఇప్పుడు గంజాయి వైపు దృష్టిపెట్టడం పోలీసులను కలవరపెడుతోంది. దాంతో.. ఒకప్పుడు ఆపరేషన్ గుడుంబా చేపట్టి విముక్తి కలిగించిన ఎక్సైజ్ శాఖ.. ఇప్పుడు ఆపరేషన్ గంజాయితో ఉక్కుపాదంమోపుతోంది. ప్రస్తుతం ధూల్‌పేట్లోనే కాదు.. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ గంజాయి దందా జోరుగా కొనసాగుతోంది. అయితే.. గంజాయి, డ్రగ్స్ విషయంలో ఉక్కు పాదం మోపాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్‌గా కమలాసన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాడులు మరింత వేగవంతం చేశారు. ఈ క్రమంలో.. సిటీలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలన్నీ ధూల్‌పేట్‌లో బయట పడుతుండడంతో ప్రత్యేక దృష్టి సారించారు పోలీసులు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల ఆధ్వర్యంలో ఆపరేషన్ ధూల్‌పేట్ పేరుతో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. గతంలో గంజాయి స్మగ్లింగ్ చేసి పట్టుబడ్డ వారితోపాటు.. పెడ్లర్స్, కన్స్యూమర్స్‌పై ఫోకస్ పెట్టి.. ఇంటింటికి, గల్లీగల్లీ తిరుగుతూ తనిఖీలు చేస్తున్నారు. దాంతో.. ధూల్‌పేట్ కేంద్రంగా చేపట్టిన మెరుపు దాడుల్లో కిలోల కొద్దీ గంజాయి పట్టుబడుతోంది. ఆగస్టు 31లోపు ధూల్‌పేట్‌ను గంజాయి రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి. ధూల్‌పేట్‌తోపాటు.. హైదరాబాద్ సిటీలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. మరోవైపు.. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణా అవుతుండడంతో దాన్ని అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు పోలీసులు. ఏపీ, ఒడిశా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి రాకపోకలు సాగించే రైళ్లలోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. తాజాగా.. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో దాడులు చేసిన పోలీసులు.. గంజాయి స్మగ్లింగ్‌లో కీలక నిందితు డైన రాహుల్‌సింగ్‌ను అరెస్ట్ చేశారు. మొత్తంగా.. మెరుపు దాడులతో హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్స్‌కు వణుకుపుట్టిస్తున్నారు పోలీసులు.

# శాటిలైట్ టోల్ వసూళ్లు..

హైదరాబాద్: హైవేలపై ప్రయాణించాలంటే కచ్చితంగా టోల్ చెల్లించాల్సిందే. ఇందుకోసం లైన్‌లో వెయిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఒకప్పుడు డబ్బులు చెల్లించే విధానం నుంచి నేడు ఫాస్ట్‌ట్రాక్‌కి అప్‌గ్రేడ్ అవుతూ వచ్చాము. అయితే ఇకపై అసలు టోల్ ప్లాజాలే ఉండవు. అదేంటి టోల్ ప్లాజాలు లేకపోతే టోల్ ఎలా వసూలు చేస్తారనే సందేహం కచ్చితంగా వస్తుంది కదూ! దేశంలో శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. అసలు ఎలాంటి టోల్ ప్లాజాలు లేకుండానే వాహనదారుల బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు టోల్ రూపంలో కట్ అవుతాయిత్వరలోనే దేశంలోని అన్ని టోల్ ప్లాజాలను మూసి వేయనున్నట్లు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ స్థానంలో శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని అమలు చేయబోతున్నట్లు తెలిపారు. ఇంతకీ శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అంటే ఏంటి.? అసలు ఇది ఎలా పనిచేస్తుంది.? ఈ విధానంలో డబ్బులు ఎలా కట్ అవుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రస్తుతం టోల్ చెల్లించాలంటే వాహనదారులు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నిలిపి లైన్‌లో ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. అయితే శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్‌లో, కారులో ఇన్‌స్టాల్ చేసిన ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా టోల్ కట్ అవుతుంది. శాటిలైట్ ఆటోమేటిక్‌గా కారు ప్రయాణించిన దూరాన్ని లెక్కిస్తుంది. దీని ఆధారంగా ఎంత టోల్ కట్ అవ్వాలో అంత ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది. ఈ వ్యవస్థను శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ సిస్టమ్ లేదా ఉఖూ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్ అంటారు. శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్ కారులో ఇన్‌స్టాల్ చేసిన ఆన్ బోర్డ్ యూనిట్ సహాయంతో పనిచేస్తుంది. దీని సహాయంతో ఉపగ్రహం మీరు ప్రయాణిచిన దూరాన్ని ట్రాక్ చేస్తుంది. హైవేలపై ఏర్పాటు చేసిన కెమెరాల ఆధారంగా వాహన సమాచారం ఉపగ్రహానికి అందుతుంది. ఆన్ బోర్డ్ యూనిట్‌తో లింక్ చేసిన వాలెట్‌లో ఉండే డబ్బులు టోల్ రూపంలో కట్ అవుతాయి. ఆన్‌బోర్డ్ యూనిట్‌ను వాహనదారులు తమ వాహనాల్లో ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. కొత్తగా వచ్చే వాహనాల్లో ఈ వ్యవస్థ ఇన్‌బిల్ట్‌గా వచ్చే అవకాశం ఉంది. జీపీఎస్ ఆధారంగా టోల్ వసూలు చేసే ఈ విధానం ప్రపంచంలోనే మొదటిదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. కొత్త టోల్ వసూలు విధానం అమలులోకి రావడంతో డ్రైవర్లు టోల్ వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు.

# లక్ష్యసేన్ సంచలన విజయం.. ప్రీక్వార్టర్స్‌లోకి ఎంట్రీ

పారిస్: బ్యాడ్మింటన్ ప్లేయర్ లక్ష్యసేన్ సంచలన విజయం నమోదు చేశాడు. పారిస్ ఒలింపిక్స్‌లో ప్రీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. ఇవాళ జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో..

ప్రపంచ మూడవ ర్యాంక్ ప్లేయర్ జొనాథన్ క్రిస్టీపై 21-18, 21-12 స్కోరు తేడాతో సేన్ విజయం సాధించాడు. తొలి గేమ్‌లో 2-8 తేడాతో వెనుకబడి ఉన్న సేన్.. ఆ తర్వాత అనూహ్యంగా తేరుకున్నాడు. ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చి ఆ గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్ స్టార్టింగ్‌లో ఇద్దరి మధ్య నువ్వా నేనా అన్నట్లుగా సాగింది. ఇండోనేషియాకు చెందిన జొనాథన్ ఆధిక్యం కోసం ప్రయత్నించినా.. సేన్ దూకుడుగా ఆడాడు.

ఆల్ ఇంగ్లండ్, ఆసియా చాంపియన్ అయిన క్రిస్టీని ఓడించేందుకు లక్ష్యసేన్ పట్టుదలను ప్రదర్శించాడు. గొప్ప మెచ్యూరిటీతో గేమ్‌పై



పట్టు సాధించాడు. అయితే ప్రీ క్వార్టర్స్ లో హెచ్ ప్రణయ్‌తో సేన్ తలపడే అవకాశాలు ఉన్నాయి.

# షూటింగ్ ఫైనల్లో స్వప్నిల్.. మరో పతకం దక్కినట్టేనా..?

పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్లు అదరగొడుతున్నారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, మిక్స్‌డ్ టీమ్ విభాగంలో మను భాకర్ రెండు పతకాలో చరిత్ర సృష్టించిన మరునాడే మరో షూటర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుసాలే చివరి రౌండ్‌కు అర్హత సాధించాడు. తద్వారా విశ్వ క్రీడల షూటింగ్‌లో ఫైనల్ చేరిన ఐదో భారత షూటర్‌గా స్వప్నిల్ గుర్తింపు సాధించాడు. బుధవారం జరిగిన పురుషుల పోటీల్లో స్వప్నిల్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. చెక్కుచెదరని గురితో నిలకడగా రాణించి నీలింగ్ రౌండ్‌లో 198 పాయింట్లు, ప్రొన్ రౌండ్‌లో 197 పాయింట్లు సాధించి 7వ స్థానంలో నిలిచాడు. దాంతో, ఫైనల్‌కు దూసుకెళ్లి మెడల్‌పై ఆశలు రేపాడు. ఆగస్టు 1 గురువారం నాడు ఫైనల్ రౌండ్ జరుగనుంది. ఇదే విభాగంలో పోటీ పడిన భారత షూటర్ ఐశ్వర్య



ప్రతాప్ సింగ్ మాత్రం తీవ్రంగా నిరాశపరిచింది. పేలవ ప్రదర్శనతో 11వ స్థానం దక్కించుకొని మెడల్ అవకాశాన్ని చేజార్చుకుంది.

# పారిస్ ఒలింపిక్స్.. పోరాడి ఓడిన బాక్సర్ ప్రీతి పవార్

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో 54 కేజీల ప్రీ-క్వార్టర్ బాక్సింగ్‌లో ప్రీతి పవార్ ఓటమి పాలైంది. కొలంబియా ప్రత్యర్థి యేని మార్సిలా ఏరియస్‌పై తీవ్రంగా తలపడినా..

2-3 తేడాతో ఆ బౌట్‌లో ప్రీతి పరాజయం చవిచూసింది. పాన్ అమెరికా గేమ్స్ చాంపియన్, ప్రపంచ రజత పతక విజేత యేని బలమైన పంచ్‌లు విసిరింది. తొలి రౌండ్‌లో ప్రీతి 1-4 తేడాతో ఓటమి పాలైంది. కానీ ఆ తర్వాత మెరుగ్గా రాణించింది. ఎత్తును అడ్వాంటేజ్‌గా తీసుకున్న ఆమె.. కొలంబియా క్రీడాకారిణి పంచ్‌ల నుంచి తప్పించుకున్నది. కానీ జడ్జిలను ఆకట్టుకోలేకపోయిన ప్రీతి స్వల్ప తేడాతో బాక్సింగ్ మ్యాచ్‌ను చేజార్చుకున్నది.

పురుషుల 51 కిలోల ప్రీ క్వార్టర్స్ ఫైట్‌లో అమిత్ పంగల్ ఓటమి చవిచూశాడు. మూడవ సీడ్ బాక్సర్ ప్యాట్రిక్ చేతిలో 3-2 స్కోరుతో పంగల్ ఓడిపోయాడు. కామన్‌వెల్త్‌లో కాంస్య పతకం గెలిచిన జాస్మిన్



లాంబోరియా 57 కేజీల విభాగంలో 0-5 తేడాతో టోక్యో ఒలింపిక్స్ సిల్వర్ మెడల్ విజేత ఫిలిప్పీన్స్‌కు చెందిన నెస్తీ పిటీసియో చేతిలో ఓటమిపాలైంది.

# ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందే కావ్య జట్టులోకి ముగ్గురు డేంజరస్ ప్లేయర్లు..

లీగ్ మూడవ సీజన్ 2025లో ఆడాల్సి ఉంది. దీని కోసం సన్నాహాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

అన్ని ఫ్రాంచైజీలు రాబోయే సీజన్ కోసం తమ జట్టులో కొత్త ఆటగాళ్లను చేర్చుకోవడంలో బిజీగా ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ %టూా%20 2025 కోసం ఇంగ్లండ్ ఓపెనర్లు జాక్ క్రాలే, క్రెయిగ్ ఓవర్టన్, నెదర్లాండ్స్ ఆల్-రౌండర్ రోలోఫ్ వాన్ డెర్ మెర్వేలతో ఒప్పందం చేసుకుంది.

సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ముగ్గురు ఆటగాళ్లతో ఒప్పందం..

జాక్ క్రాలీ తొలిసారిగా ఈ టోర్నీలో ఆడనున్నాడు. అతను %దీదీూ%లో హొబార్ట్ హరికేన్స్, పెర్త్ స్కార్చర్స్ తరపున ఆడాడు. అతను కెంట్ తరపున టీ20 బ్లాస్ట్, లండన్ స్పిరిట్ ఇన్ హండ్రెడ్‌లో కూడా ఆడాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, క్రాలీ టీ20 ఇంటర్నేషనల్‌లో ఇంకా అరంగేట్రం చేయలేదు. అయినప్పటికీ, అతనిని తన జట్టులో చేర్చుకోవాలని ఫ్రాంచైజీ నిర్ణయించింది.

లీగ్ తొలి సీజన్‌లో అదే జట్టు తరపున ఆడిన వాన్ డెర్ మెర్వేని సన్‌రైజర్స్ మరోసారి తమ జట్టులోకి చేర్చుకుంది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ ఆల్ రౌండర్ ఆ సీజన్‌లో 5.62 ఎకానమీ రేటుతో 20 వికెట్లు తీశాడు. తొలి సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో అతను మొదటి స్థానంలో ఉన్నాడు. వాండరర్స్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 31 పరుగులకు 4 వికెట్లు



పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

క్రైగ్ ఓవర్టన్ కూడా తొలిసారిగా ఈ మెగా లీగ్‌లో భాగమయ్యాడు. దీనికి ముందు, అతను ఇంగ్లీష్ గడ్డపై తన %ు%20 కెరీర్‌లోని అన్ని మ్యాచ్‌లను ఆడాడు. 30 ఏళ్ల ఆల్‌రౌండర్‌కు 102 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అందులో అతను 26.21 సగటుతో 106 వికెట్లు, ఎకానమీ రేటు 8.56లుగా ఉంది.

సోమవారం, ప్రిటోరియా క్యాపిటల్స్ రాబోయే సీజన్‌కు తమ కొత్త ప్రధాన కోచ్‌గా మాజీ ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ జోనాథన్ ట్రాట్‌ను ప్రకటించింది. రాబోయే సీజన్ కోసం క్యాపిటల్స్ జట్టు త్వరలో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆలీ పోప్‌తో ఒప్పందం కుదుర్చుకోబోతోంది.

# మను అద్వితీయం.. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు నెగ్గిన ప్లేయర్‌గా ఘనత

**భారత ఒలింపిక్ చరిత్రలో సరికొత్త అధ్యాయం**

**పారిస్‌లో యువ షూటర్ అరుదైన రికార్డు**

**స్వతంత్ర భారతంలో తొలిఅథ్లెట్‌గా ఘనత**

**వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాల్లో కాంస్యం**

**10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం**

**సరభ్‌జ్యోత్‌తో కలిసి కంచు మోత మోగించిన భాకర్**

. భారత ఒలింపిక్స్ చరిత్రలో సువర్ణాధ్యాయంగా లిఖించిదగ్గ రోజు ఇది. 124 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో మునుపెన్నడూ కనీవినీ ఎరుగని సరికొత్త అధ్యాయం 'పారిస్'లో ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ అథ్లెట్ల పోటీని తట్టుకుని ఒక ఒలింపిక్స్‌లో ఒక్క పతకం తేవడానికే నానా తంటాలు పడుతున్న దశ నుంచి భారత్.. ఒకే ఎడిషన్‌లో, అదీ ఒకే క్రీడలో ఏకంగా రెండు పతకాలు కొల్లగొట్టింది. మూడు రోజుల క్రితమే పారిస్‌లో దేశానికి పతక బోణీ చేసిన యువ షూటర్ మను భాకర్.. మంగళవారం జరిగిన పది మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ కాంస్య పతక పోరులోనూ కంచు మోత మోగించి సరికొత్త చరిత్ర సృష్టించింది. సహచర షూటర్ సరభ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి దక్షిణ కొరియా ద్వయాన్ని ఓడించిన మను.. ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా దిగ్గజ అథ్లెట్లకు సాధ్యం కాని అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. పతక పోరులో గురి తప్పని లక్ష్యంతో చెక్కుచెదరని ఏకాగ్రతతో స్ఫూర్తిదాయక ఆటతీరును ప్రదర్శించిన మను, సరభ్‌జ్యోత్.. దేశానికి రెండో పతకాన్ని అందించారు.

పారిస్: విశ్వక్రీడల్లో భారత్‌కు రెండో పతకం దక్కింది. పారిస్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన 22 ఏండ్ల యువ షూటర్ మను భాకర్.. మంగళవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ సరభ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి కాంస్యం నెగ్గి భారత ఒలింపిక్ చరిత్రలో మునుపెన్నడూ సాధ్యం కాని, దిగ్గజ అథ్లెట్లు సైతం అందుకోలేని ఘనతను సాధించింది.

కాంస్య పోరులో భారత జోడీ 16-10తో దక్షిణ కొరియా ద్వయం లీ వొనొహొ, ఒ యె జిన్‌ను ఓడించి విశ్వక్రీడా యవనికపై మరోసారి మువ్వన్నెల పతకాన్ని రెపరెపలాడించింది. ఈ ఈవెంట్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో భాగంగా త్రుటిలో రజత పోరు అర్హత కోల్పోయిన మను, సరభ్‌జ్యోత్.. కాంస్య రేసులో మాత్రం గురి తప్పలేదు. మొదటి షాట్ నుంచే ఆధిక్యంలో ఉన్న భారత్.. 13 షాట్లలో పతకాన్ని ఖాయం చేసుకుంది. ఇదే ఈవెంట్‌లో సెర్బియా స్వర్ణం సాధించగా టర్కీ రజతం గెలుచుకుంది.

పతకం పట్టుకొచ్చారిలా..

కాంస్య పతక పోరులో మొదటగా 16 పాయింట్లు సాధించిన జట్టు విజేతగా నిలుస్తుంది. మొదటి షాట్‌తో మను 10.2 పాయింట్లు స్కోరు చేయగా సరభ్‌జ్యోత్ 8.6 మాత్రమే చేయడంతో భారత్ ఖాతాలో 18.8 పాయింట్లు వచ్చాయి. కొరియన్ ద్వయం 20.5 స్కోరు సాధించడంతో ఆ జట్టు ఖాతాలో 2 పాయింట్లు చేరాయి. కానీ రెండో షాట్ నుంచి భారత్ పుంజుకుంది. భారత షూటర్లిద్దరూ వరుసగా నాలుగు షాట్లు 20కి పైగా స్కోరు చేసి 8 పాయింట్లు కొల్లగొట్టారు. 7, 9, 10వ షాట్‌లలోనూ భారత్‌కు పాయింట్లు చేరాయి. అయితే 11, 12 వ షాట్‌కు కొరియా పుంజుకున్నా 13వ షాట్‌తో మరో 2 పాయింట్లు స్కోరు చేసిన భారత్..16 పాయింట్ల లక్ష్యాన్ని పూర్తిచేసి పతకం సాధించింది.

'ఆరే'సిన షూటర్లు



మను, సరభ్‌జ్యోత్ పతకంతో షూటింగ్‌లో భారత్ పతకాల సంఖ్య మొత్తంగా 6కు చేరింది. ఇందులో అభినవ్ బింద్రా స్వర్ణం (2008), రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ (2004), విజయ్ కుమార్ (2012) రజతాలు.. గగన్ నారంగ్, మను భాకర్ (రెండు కాంస్యాలు), సరభ్‌జ్యోత్ సింగ్ కాంస్య పతకాలున్నాయి. తద్వారా భారత క్రీడా చరిత్రలో హాకీ (12) తర్వాత అత్యధిక పతకాలు సాధించిన క్రీడగా షూటింగ్ నిలిచింది.

## రైతు కొడుకు

భాకర్‌తో కలిసి భారత్‌కు రెండో పతకాన్ని అందించిన సరభ్‌జ్యోత్ సింగ్ మధ్యతరగతి రైతు కొడుకు. హర్యానాలోని అంబాలా జిల్లా ధీనా గ్రామానికి చెందిన జతిందర్ సింగ్, హర్దీప్ కౌర్‌లకు 2001లో జన్మించాడు. జతిందర్ సాధారణ రైతు కాగా హర్దీప్ గృహిణి. చిన్నప్పుడు ఫుట్‌బాలర్ అవుదామనుకుని కలలుగన్న సరభ్‌జ్యోత్‌కు ఆ తర్వాత వయసుతో పాటు అభిరుచులూ మారిపోయాయి. 13 ఏండ్ల వయసులో తన ఇంటికి సమీపంలో కొంతమంది పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో ఎయిర్ పిస్టల్స్‌తో సాధన చేయడం చూసిన అతడు ఈ క్రీడపై మక్కువ పెంచుకున్నాడు. 2014లో తన తండ్రి దగ్గరకు వెళ్లి.. 'నాన్న నేను షూటింగ్ నేర్చుకుంటా' అనగానే అది తమ తాహతుకు మించిన వ్యవహారమని సంకోచించిన ఆ తల్లిదండ్రులు.. కుమారుడి ఆసక్తిని చూసి కాదనలేకపోయారు. చండీగఢ్‌లోని డీఏవీ కాలేజీలో అభిషేక్ రాణా మార్గనిర్దేశనంలో మెలకువలు నేర్చుకున్న సరభ్‌జ్యోత్ జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పతకాల పంట పండించాడు. 2019లో జూనియర్ వరల్డ్ చాంపియన్, 2022 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్న అతడు.. 2023 ఏషియన్ చాంపియన్‌షిప్స్‌లో కాంస్యం నెగ్గాడు.

## తొలి క్రీడాకారిణి

124 ఏండ్ల భారత ఒలింపిక్ చరిత్రలో ఇంతవరకూ ఒక్కరంటే ఒక్క అథ్లెట్ కూడా ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు నెగ్గలేదు. ఈ ఘనత సాధించిన తొలి అథ్లెట్‌గా మను నిలిచింది. గతంలో సుశీల్ కుమార్ (రెజ్లర్), పీవీ సింధు (బ్యాడ్మింటన్) రెండు పతకాలు సాధించినా ఇవి వేర్వేరు ఎడిషన్లలో వచ్చినవి.

**ప్రిచర్డ్ మనోడేనా?**

1900లో బ్రిటీష్-ఇండియన్ నార్మన్ ప్రిచర్డ్ అథ్లెటిక్స్‌లో రెండు పతకాలు (200 మీటర్ల స్ప్రింట్, 200 మీటర్ల హర్డిల్స్) నెగ్గినా అతడు భారతీయుడా? ఆంగ్లేయుడా? అన్న విషయంలో వివాదం సుదీర్ఘకాలంగా సాగుతోంది. కోల్‌కతాలో పుట్టి పెరిగిన ప్రిచర్డ్‌ను అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ భారతీయుడిగానే గుర్తిస్తున్నా వరల్డ్ అథ్లెటిక్స్ (పూర్వపు ఐఎఎఎఫ్) మాత్రం అతడి పతకాలను బ్రిటన్‌కు చూపెడుతోంది. ప్రిచర్డ్ భారత్‌లో పుట్టి పెరిగినా అతడు ఆంగ్లేయుడే అని.. ఒలింపిక్స్‌లో పాల్గొనడాని కంటే ముందే అతడు లండన్ ఏఏఏ (అమెచ్యూర్ అథ్లెటిక్స్ అసోసియేషన్) తరపున ప్రాతినిధ్యం వహించారని బ్రిటన్‌కు చెందిన ఒలింపిక్స్ చరిత్రకారుడు ఇయాన్ బుకానన్ పేర్కొన్నాడు. ఏఏఏ ప్రదర్శన ఆధారంగానే అతడు ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడనే వాదనలున్నాయి.

# ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. తప్పుకోనున్న ఆల్ రౌండర్..


2021లో %=జదీ%లోకి అడుగుపెట్టిన గ్లెన్ మాక్స్‌వెల్ మొదటి సీజన్‌లోనే అద్భుత ప్రదర్శన చేశాడు. ఆ సీజన్‌లో అతను 15 మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ చేసి 6 అర్ధసెంచరీలతో 513 పరుగులు చేశాడు.

అయితే, గత సీజన్‌లో గ్లెన్ మాక్స్‌వెల్ 10 మ్యాచ్‌లు ఆడిన 52 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, ప్రస్తుతం వచ్చే సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరపున ఆడే అవకాశం లేదని అంటున్నారు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా% 2025) మెగా వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) జట్టు నుంచి గ్లెన్ మాక్స్‌వెల్‌ను తప్పించడం దాదాపు ఖాయమైంది. దీన్ని ధృవీకరించడానికి మాక్స్‌వెల్ ఇప్పుడు సోషల్ మీడియాలో %=జదీ% జట్టును అన్‌ఫాలో చేశాడు. దీంతో మ్యాక్సీ విషయం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

గత మూడు సీజన్లలో ఆర్‌సీబీ జట్టులో కనిపించిన గ్లెన్ మాక్స్‌వెల్ ఐపీఎల్ ఫ్రాంచైజీల సమావేశానికి ముందు ఆర్‌సీబీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను అన్‌ఫాలో చేయడం ఆశ్చర్యం కలిగించింది. దీంతో ఆర్సీబీ మ్యాక్స్‌వెల్‌ను డ్రాప్ చేస్తుందని అంటున్నారు.

2021 వేలంలో %=జదీ% ఫ్రాంచైజీ గ్లెన్ మాక్స్‌వెల్‌ను రూ. 14.25 కోట్లకు కొనుగోలు చేసింది. దీని తర్వాత, 2022 మెగా వేలానికి ముందు 11 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్‌ను నిలబెట్టుకునే అవకాశం



లేదు.

ఎందుకంటే, గత సీజన్‌లో గ్లెన్ మాక్స్‌వెల్ అందించిన సహకారం 52 పరుగులు మాత్రమే. అంటే 10 మ్యాచుల్లో బ్యాటింగ్ చేసిన మ్యాక్సీ 5.78 సగటుతో 52 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా, అతను ఒకే సీజన్‌లో 5 సార్లు అవుట్ అయ్యాడు. అందుకే మ్యాక్స్‌వెల్‌ను ఆర్సీబీ వదులుకునే అవకాశం ఎక్కువగా ఉంది.

%=జదీ% తరపున గ్లెన్ మాక్స్‌వెల్ 52 మ్యాచ్‌ల్లో 1266 పరుగులు చేశాడు. ఈసారి 12 అర్ధ సెంచరీలు చేశాడు. 398 బంతులు ఆడిన మ్యాక్సీ మొత్తం 18 వికెట్లు తీయగలిగాడు. అందుకే %=జదీ% ఫ్రాంచైజీ ఈసారి %ఖూా% మెగా వేలానికి ముందు మాక్స్‌వెల్‌ను విడుదల చేసి, ప్రత్యామ్నాయ ఆల్ రౌండర్‌ని కొనుగోలు చేయవచ్చు.

# వద్దన్నా వినలేదు.. బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నైట్ ఔట్.. కట్‌చేస్తే.. ఒలింపిక్స్ నుంచి ఔట్..

విశ్వ క్రీడల ఈవెంట్ ఒలింపిక్స్ పారిస్‌లో ప్రారంభమయ్యాయి. ఇందులో 10 వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.

ఈ క్రీడల్లో పతకం సాధించాలని ప్రతీ క్రీడాకారుడు కోరుకుంటాడు. ఇందుకోసం కొన్ని సంవత్సరాలకు ముందే ప్రాక్టీస్ ప్రారంభిస్తారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, తీవ్రంగా శ్రమిస్తుంటారు. అయితే, చివరి వరకు నిలిచిన వారినే పతకం వరిస్తుంది. కానీ, కొంతమంది మాత్రం తమ ప్రయాణాన్ని మధ్యలోనే వదిలేయాల్సి వస్తుంది. మరికొంతమంది తమ తప్పులతో ఎంతో అద్భుతమైన అవకాశాన్ని చేజార్చుకుంటుంటారు. ఇలాంటి వారిలో బ్రెజిలియన్ స్విమ్మర్ అనా కరోలినా వియెరా చేరింది. ఒలింపిక్స్‌లో పాల్గొనకుండా భారీ షాక్ తగిలింది. ఒలింపిక్ క్రీడల గ్రామం నుంచి బహిష్కరణకు గురైంది. ఒలింపిక్స్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈమెపై ఇలాంటి చర్య తీసుకున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం..

జులై 26న, అనా కరోలినా తన ప్రియుడితో కలిసి పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని చూడటానికి వెళ్లింది. ఈ సమయంలో ఆమె ఎవరి అనుమతి తీసుకోలేదు. అలాగే, ఆమె తన సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్‌తో.. విషయం తెలుసుకున్న ఒలింపిక్ అధికారులు.. ఎటువంటి అనుమతి తీసుకోకుండా, రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించడంపై ఆగ్రహించింది. మీడియా నివేదికల ప్రకారం, ఆమె చర్యను ఒలింపిక్ కమిటీ నిబంధనల ఉల్లంఘనగా పరిగణించింది. దీంతో మహిళా స్విమ్మర్‌ను ఒలింపిక్ క్రీడా గ్రామం నుంచి బహిష్కరణ చేశారు.





అయితే, అనా కరోలినా బాయ్ ఫ్రెండ్ గాబ్రియేల్ శాంటోస్ మాత్రం క్షమించాలంటూ ఒలింపిక్ కమిటీని వేడుకున్నాడంట. దీంతో శాంటోస్‌కు మాత్రం ఒలింపిక్స్‌లో పాల్గొనే ఛాన్స్ ఇచ్చారు. కాగా, శనివారం జరిగిన పురుషుల 4ఐ100 ఫ్రీస్టైల్ హీట్స్‌లో ఆయన ఓటమిపాలయ్యాడు.

ఈ క్రమంలో బ్రెజిల్ స్విమ్మింగ్ కమిటీ హెడ్ గుస్తావో ఓట్సుకా మాట్లాడుతూ.. ' ఎంతో కష్టపడి ఒలింపిక్స్ క్రీడా గ్రామానికి వచ్చింది ఎంజాయ్ చేసేందుకు కాదు. దేశం తరపున ఆడి పతకం గెలవాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు. కానీ, అనా కరోలినా మాత్రం రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించింది. దీంతో ఇదే విషయాన్ని ఒలింపిక్స్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లాం. వివరాలను పరిశీలించిన అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు" అంటూ తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**